

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 241 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం, 31, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# ఉద్యమ గడ్డ ఒడిలోకి..

# పెద్ది







- ఉద్యమ సింహగర్జనుడి ఊపిరి ఆగిపోయింది
- పెద్దిని కడసారి చూపులో కన్నీరు పెట్టిన కేసీఆర్
- విధి ఓడించిన చరిత్ర గెలిపించంది
- పెద్ది లేడా అనే బాధ వెక్కివెక్కి ఏడిపిస్తుంది
- పెద్ది అన్న ఒక్కసారి రండంటూ అంటూ ఉద్యమకారులు తపిస్తున్నారు
- ఆప్యాయతకు ప్రతిరూప కర్త పెద్ది సుదర్శన్ రెడ్డి
- ఉద్యమ గడ్డపై ఉవ్వెత్తున వెలిగిన పెద్ది సుదర్శన్ రెడ్డి
- సహచర ఉద్యమ నేతలు కోల్పోయామని విలపిస్తున్న బీఆర్ఎస్ నేతలు
- పెద్ది మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి
- చరిత్రకారుని చావుపై చరిత్రే బాధపడుతుంది
- ఆచరణకు సాధ్యం కానీ వ్యక్తిత్వాన్ని నిలుపుకున్న పెద్ది
- డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

పెద్ది మరణంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయని డాక్టర్ బరిగెల శివ మనోవేదన చెందారు.చివరిసారి చూపులో భాగంగా తన భర్త నుదుటిపై ముద్దు పెట్టుకుని వ్యక్తివెక్కి ఏడుస్తున్న స్వప్నక్కను చూసి ఉద్యమకారులు బోరుణ విలపిస్తున్నారని బాధపడ్డారు.ఒక ఉద్యమకారుని మరణం ఇంతలా ప్రభావం చూపించిన దాఖలాలు తెలంగాణ చరిత్రలో లేవని మరొకసారి చాటిచెప్పారు.ఉద్యమం అంటే పెద్ది అదే సందర్భంలో పెద్ది అంటే ఉద్యమం అనే స్థాయికి ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమాలను నడిపించిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డికే చెందుతుందని తన సహచర ఉద్యమ మిత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు,దాస్యం వినయ్భాస్కర్,ఈటల రాజేందర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్,మాజీ జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్,హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్, ప్రధాన ఉద్యమ నేతలందరూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కొనసాగించిన ఉద్యమ పోరాటాలను జ్ఞాపకం చేసుకుంటూ నాటి ఉద్యమంలో సహచర ఉద్యమకారుడైన పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన అద్భుతమైన ఉద్యమ పోరాటాలను జ్ఞాపకం చేసుకుంటూ ఎంతో మనోవేదన చెందుతున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రం మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంలో ఎంతైతే క్రియాశీలక పాత్ర పోషించారో తన అడుగుజాడల్లో నడిచి కేసీఆర్ నిర్దేశించిన ఉద్యమ మార్గాలను తూచా తప్పకుండా అనుసరిస్తూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమ పోరాట యోధునిగా కేసీఆర్ తర్వాత ద్వితీయ స్థానాన్ని సంపాదించుకున్న నేతగా పెద్ది.సుదర్శన్ రెడ్డి చరిత్ర నిలిపారని పేర్కొన్నారు.

## కన్నీటి పర్యంతంలో కడసారి చూపు..

ఆగస్టు 6 1974లో జన్మించిన పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం అర్ధరాత్రి తర్వాత కన్నుమూసారని ఆయన మరణ వార్త వినగానే తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమకారులు ఒక్కసారిగా నిశ్శబ్దమైపోయి గుండెలలోని బాధను కన్నీరు రూపంలో తెలియజేస్తూ పెద్ది కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూనే వాళ్ళ ఆప్తుడైన ఉద్యమ నేతను ఇష్టుడైన రాజకీయ నేతను ప్రియమైన ప్రజా సేవకున్ని ఆదర్శవంతమైన వ్యక్తిత్వం కలిగిన నేతను కడసారిగా చూడాలని రాష్ట్రంలోని నలుమూలల నుండి వరంగల్ ప్రాంతానికి చేరుకుంటున్నారని తెలిపారు.నర్సంపేట ప్రజలనే కాకుండా వరంగల్ జిల్లాలోని ప్రతి గడపగడపకు పెద్ది సుదర్శన్ రెడ్డి జ్ఞాపకాలు చిరస్థాయిగా మిగిలిపోగలవని ఆశాభావం వ్యక్తపరిచారు.రాజకీయాల పట్ల అత్యంత నిజాయితీని కనపరచిన ఉద్యమ చరిత్రకారుడు పేద ప్రజలు అంటే పేద ప్రజల సేవ అంటే ఊపిరిలా భావించేవారని నర్సంపేట ప్రజలు ఇంతలా విలపిస్తున్న తీరు స్పష్టం చేస్తుందన్నారు.పేద ప్రజలను అక్కున చేర్చుకోవడంలో పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమాలను అందించడంలో పెద్ది పోషించిన రాజకీయ నిజాయితీని చాలా తక్కువ మంది పోషించి ఉంటారని అభిప్రాయపడ్డారు.పెద్ది కుటుంబంతో పాటు వేలాది లక్షలాది కుటుంబాలు కన్నీరు పెట్టించే అంత స్థాయికి తన మరణ వార్త చేరిందంటే ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన పెద్ది సుదర్శన్ రెడ్డి అంచలంచలుగా ఎదిగి ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేసుకోగలిగే అంత స్థాయికి చేరడం ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో చరిత్ర లాంటిదన్నారు.చెక్కుచెదరని మనోధైర్యం కడసారి వరకు కొనసాగించిన ఉద్యమ స్ఫూర్తి యువతనే కాకుండా ఉద్యమకారులనే కాకుండా రాజకీయ నేతలను కూడా ఆకర్షింప చేసిందని, ఆలోచింపజేసిందని వాళ్లందరికీ ఆదర్శవంతంగా నిలిచిందని పెద్ది జీవితం తెరిచిన పుస్తకంలో చరిత్ర సృష్టించినాడనడంలో ఎంతో గొప్పతనం దాగిందన్నారు.ప్రజా విశ్వాసాన్ని ప్రజా ఆకర్షణలో ప్రజలు మన్ననలను పొందుకున్న రాజకీయ నేతలలో పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రధాన వరుసలో నిలిచిపోయారని గర్వంగా చెప్పారు.ఒక వ్యక్తి జీవితం సమాజాన్ని ఇంతలా ప్రభావితం చేస్తుందని ఎవరు ఊహించి ఉండలేరన్నారు.తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసుకుని నియోజకవర్గ ప్రజలనే కుటుంబ సభ్యులుగా భావించుకున్న మహానేతగా నర్సంపేటలో వెలుగొందారన్నారు.విధి వరించిందా చరిత్ర నిశ్చల స్థితిలో నిలిచిపోయిందా ఊహించని దాడులు ఊపిరాగేలా చేశాయా ఎటూ అంతుచిక్కని సందర్భంలో పెద్ది జీవితం ముగిసిందని ఎంతో బాధపడుతున్నామన్నారు.వరంగల్ జిల్లాలో పెద్ది సుదర్శన్ రెడ్డికి బలమైన క్యాడర్ ఉందని, పెద్ది అనుచరుల ఆవేదనలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారని బాధపడ్డారు.పెద్ది కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అండగా నిలవాలని అదే నేపథ్యంలో పార్టీలకు అతీతంగా పెల్లి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.ప్రజాస్వామ్య విలువలతో జీవించి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సమన్యాయాన్ని ప్రజాస్వామ్య విలువలకు బీజాలను వేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి జీవితం నా భూతో నా భవిష్యత్తు అంటూ ఉద్యమ నేత నీకు సలాం మా జీవితాల్లో చెరగని సుస్థిరమైన స్థానంతో నిలిచిపోయిన నీ జీవితం కోట్లాదిమంది యువతకు కోట్లాదిమంది ఉద్యమకారులకు కోట్లాదిమంది ప్రజాసేవకులకు కలకాలం ఆదర్శంగా నిలిచిపోగలదని ఆకాంక్షిస్తున్నామన్నారు.









# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 241 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం, 31, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# భారీ వర్షాలపై.. రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్

జిల్లా కలెక్టర్లు,పోలీస్ అధికారులకు సీఎస్ సంజయ్ జాజు కీలక ఆదేశాలు

ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి

లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి

జలపాతాలు, ప్రమాదకర పర్యాటక ప్రాంతాలకు ప్రవేశం నిలిపివేయాలి

ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం




రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు ఆదేశించారు. వాతావరణ శాఖ మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హెచ్చరించిన నేపథ్యంలో గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లో వరద పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అత్యవసర సహాయక చర్యల కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. ప్రమాదకర జలాశయాలు, పర్యాటక ప్రాంతాల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని డీజీపీ సూచించారు.

- హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

2

## తెలంగాణ విద్యారంగం బలోపేతానికి కృషి

కార్పోరేట్‌కు దీటుగా పాఠశాలల అభివృద్ధి

పిల్లల భవిష్యత్ తీర్చి దిద్దేందుకే విద్యాశాఖ చూస్తున్నా

పిల్లలను హాస్టళ్లలో వేయడంతో దెబ్బతింటున్న కుటుంబ బంధాలు

మండలం క్లస్టర్‌గా విద్యా ప్రణాళిక రూపొందిస్తున్నాం

ఉపాధ్యాయుల పదోన్నతలపై అనుమానాలు వద్దు

2034 వరకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటా

సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

7



## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

దశలవారీగా అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ



5

## అంగన్‌వాడీ వ్యవస్థ మరింత బలోపేతం

అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాల స్వీకరణ

జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సుల నిర్వహణ

అధికారులతో సమీక్షించిన మంత్రి సీతక్క



7



## గోమాంసం.. చరిత్ర ఏం చెబుతోంది?

వేదకాలం నుంచి ఆధునిక భారతం వరకు ఆహార సంస్కృతి,సామాజిక వ్యవస్థ,మత విశ్వాసాల్లో వచ్చిన మార్పులపై పరిశోధకుల విశ్లేషణ

భారతదేశంలో గోమాంసం అంశం ఎందుకు చర్చనీయాంశం?

డాక్టర్,బరిగెల శివ

3



# భారీ వర్షాలపై రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్

**జిల్లా కలెక్టర్లు,పోలీస్ అధికారులకు సీఎస్ సంజయ్ జాజు కీలక ఆదేశాలు**
**ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి**
**లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి**
**జలపాతాలు, ప్రమాదకర పర్యాటక ప్రాంతాలకు ప్రవేశం నిలిపివేయాలి**
**ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధం**



హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా అన్ని జిల్లాల యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు ఆదేశించారు. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు మరో రెండు రోజుల పాటు కొనసాగనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సమావేశంలో డీజీపీ సి.వి. ఆనంద్,అడిషనల్ డీజీపీ భగవత్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కార్యదర్శి హరిచందన, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్‌తో పాటు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ ఆదేశించారు. జలపాతాలు, నదీ తీరాలు, ప్రమాదకర పర్యాటక ప్రాంతాల్లోకి ఎవరూ వెళ్లకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి పరీవాహక ప్రాంతాల కలెక్టర్లు వరద పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. అత్యవసర సహాయక చర్యల కోసం ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ఇప్పటికే సిద్ధంగా ఉంచామని, అవసరమైన అన్ని సహాయ సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో సెప్టెంబర్‌లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు, ముఖ్యంగా కూరగాయల సాగు వైపు మళ్లేలా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా కూరగాయల కొనుగోలుకు కూడా అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 249 ప్రమాదకర జలాశయాలు, పిక్‌నిక్ స్పాట్లు మరియు 167 పర్యాటక ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రజల రాకపోకలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు డీజీపీ సి.వి. ఆనంద్ తెలిపారు. అలాగే 12 కంపెనీల ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు.

## మహిళల కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి: మహిళా పోలీస్ స్టేషన్-2 తనిఖీలో ఏసీపీ సదయ్య





వరంగల్, 30 జూలై 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)

మహిళలపై జరిగే నేరాల కేసుల్లో దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ ఏసీపీ సదయ్య ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం రంగంపేటలోని మహిళా పోలీస్ స్టేషన్--2ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు సంబంధించిన కేసుల నమోదు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టులు, బాధిత మహిళలకు అందిస్తున్న సేవలు, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన ఏసీపీ సదయ్య, మహిళల ఫిర్యాదులను అత్యంత సున్నితంగా స్వీకరించి వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి కేసులో సాక్ష్యాధారాలను పటిష్టంగా సేకరించి, దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే మహిళలతో మర్యాదపూర్వకంగా, సహానుభూతితో వ్యవహరించాలని, బాధితులకు అవసరమైన భరోసా, సహాయం అందించాలని సూచించారు. అలాగే స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ పరిశుభ్రత, క్రమశిక్షణ పాటించి ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్--2 ఇన్‌స్పెక్టర్ సువర్ణ, ఎస్‌ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర సంఘంలో కేయూ ఎన్జీవో నాయకులకు కీలక బాధ్యతలు

**టియుఎన్‌టీఈఏ రాష్ట్ర కార్యవర్గంలో వల్లాల తిరుపతి, బూర నవీన్ కుమార్, తాటి దామోదర్‌కు కీలక పదవులు**





హైదరాబాద్, 30 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో గురువారం తెలంగాణ విశ్వవిద్యాలయాల బోధనేతర ఉద్యోగ సంఘాల సమాఖ్య (టియుఎన్‌టీఈఏ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్జీవో ఉద్యోగ సంఘం నాయకులకు రాష్ట్ర సంఘంలో కీలక బాధ్యతలు అప్పగించారు. టియుఎన్‌టీఈఏ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ ఖాదీర్ ఖాన్, సెక్రటరీ జనరల్ కాంతం ప్రేమ్‌కుమార్‌లు కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్జీవో ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల తిరుపతిని టియుఎన్‌టీఈఏ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, బూర నవీన్ కుమార్‌ను ఉపాధ్యక్షుడిగా, తాటి దామోదర్‌ను జాయింట్ సెక్రటరీగా నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. వీరు రాబోయే మూడు సంవత్సరాల పాటు రాష్ట్ర సంఘంలో సేవలందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ ఖాదీర్ ఖాన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, పెండింగ్ డీఏ బకాయిలను విడుదల చేయాలని, పీఆర్సీని అమలు చేయాలని, ఖాళీగా ఉన్న బోధనేతర ఉద్యోగుల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, సభ్యత్వంతోనే ఉద్యోగుల హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొంటూ రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని వివిధ విశ్వవిద్యాలయాల బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, టియుఎన్‌టీఈఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్జీవో ఉద్యోగ సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి మాట్లాడుతూ తమను రాష్ట్ర కమిటీలోకి ఎన్నుకున్న టియుఎన్‌టీఈఏ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బోధనేతర ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు కల్పించాలి

**బీఆర్ఎస్ డిమాండ్**
**కాజీపేట రైల్వే డివిజన్‌ను వెంటనే ప్రకటించాలి - జంతర్ మంతర్ వద్ద బీఆర్ఎస్ ధర్నా**






న్యూఢిల్లీ, 30 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే నిర్వహిస్తూ, అందులో 80 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకే కేటాయించాలని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కాజీపేటను రైల్వే డివిజన్‌గా ప్రకటించి, ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే అధికారిక ప్రకటన చేయాలని కోరింది. ఈ డిమాండ్ల సాధన కోసం బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయకులు గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుత ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ సూచనల మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపరిచిన హామీ మేరకు కాజీపేట కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని, ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే దానిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే కాజీపేట నుంచి క్రూ లింకులను తరలించవద్దని, వరంగల్ లేదా కాజీపేట కేంద్రంగా సెంట్రలైజ్డ్ క్రూ లాబీ ఏర్పాటు చేయాలని కోరారు. బోడగుట్ట సమీపంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, చిరు వ్యాపారులకు వెండింగ్ జోన్లు, స్థానిక ఐటీఐ విద్యార్థులకు అప్రెంటిస్ అవకాశాలు, వరంగల్ రైల్వే స్టేడియం అభివృద్ధి, రైల్వే స్టేషన్ల వద్ద ఆటో అడ్డాలపై రుసుముల రద్దు, ఫాతిమా బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ సహకారం, కాజీపేట కేంద్రంగా కొత్త రైలు సర్వీసుల ప్రారంభం, తెలంగాణకు రైల్వే బడ్జెట్‌లో అధిక నిధుల కేటాయింపు వంటి పలు డిమాండ్లను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 12 ఏళ్లుగా తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతోందని నాయకులు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలు చేయడంలో కేంద్రం విఫలమైందన్నారు. తెలంగాణ హక్కుల సాధనలో రాష్ట్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని ఆరోపించారు. తెలంగాణ హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. ఇటీవల బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ కేంద్ర రైల్వే మంత్రిని కలిసి తెలంగాణకు రావాల్సిన హక్కులు, ప్రాజెక్టులపై వినతిపత్రం సమర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, సంకు నర్సింగరావు, బొంగు అశోక్ యాదవ్, పులి రజినీకాంత్ ముదిరాజ్, పోలపెల్లి రామ్మూర్తి, అఫ్జల్, గబ్బేట శీను, నరసింహారావు, దువ్వ కనకరాజు, కొండ రాజు, పులి విక్రమ్, బరిగెల వినయ్, పున్నం చందర్, తండమళ్ల వేణు, చుంచు అశోక్, నరేష్, సాధినేని సుధాకర్, దశరథం, రాబర్ట్, వంశీ, గణేష్, చందు, హుస్సేన్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పే స్కేల్, పెండింగ్ వేతనాల కోసం ఎస్ఆర్‌డీఎస్ ఉద్యోగులు డీఆర్‌డీఓ మేన శ్రీనుకు వినతిపత్రం అందజేత



హసన్‌పర్తి, జూలై 30 (జై భీమ్ న్యూస్)

గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో పనిచేస్తున్న ఎస్ఆర్‌డీఎస్ (వీబీ జి ఆర్ఎఎం జి ) ఎఫ్‌టీఈ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళనల్లో భాగంగా గురువారం హనుమకొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్‌డీఓ) మేన శ్రీనుకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ సెంట్రల్ అసోసియేషన్‌కు అనుబంధంగా ఉన్న ఎస్ఆర్‌డీఎస్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో గత రెండు దశాబ్దాలుగా కీలకంగా సేవలందిస్తున్నప్పటికీ, ఉద్యోగులకు గత ఏడాది కాలంగా మూడు నుంచి నాలుగు నెలల ఆలస్యంగా వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం మూడు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులు, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. పిల్లల విద్యా ఫీజులు, ఇంటి అద్దెలు, విద్యుత్ బిల్లులు, నిత్యావసర వస్తువుల కొనుగోలు, బ్యాంకు రుణాల ఈఎంఐలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయాలకు హాజరయ్యేందుకు అవసరమైన ప్రయాణ ఖర్చులు కూడా సమకూర్చుకోలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధన కోసం సెలవు దినాల్లో కూడా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై పలుమార్లు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ పరిష్కారం లభించలేదని జేఏసీ పేర్కొంది. ముఖ్యమంత్రి రెండు సంవత్సరాల క్రితమే ఎస్ఆర్‌డీఎస్ ఉద్యోగులకు పే స్కేల్ అమలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించినప్పటికీ, ఇప్పటివరకు అమలు కాలేదని ఆరోపించింది. ఉద్యోగులు పే స్కేల్ అమలు, పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాల తక్షణ విడుదల, ప్రతి నెల మొదటి తేదీన వేతనాల చెల్లింపు, ఎస్ఆర్‌డీఎస్ బోర్డు ఆమోదించిన నిర్ణయాల అమలు, సెలవు దినాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు తగిన ప్రయోజనాలు, ఫైనాన్స్--హెచ్‌ఆర్ విభాగాల మధ్య సమన్వయం, క్యాడర్ స్ట్రెంత్ ఖరారు, పదోన్నతులు, బదిలీలు, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ పాలసీ అమలు వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆగస్టు 15లోపు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆగస్టు 16 నుంచి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ నిరసనలు, ఆందోళనలు, అవసరమైతే సమ్మె కార్యక్రమాలు చేపడతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల ఏపీఓ విజయలక్ష్మి, ఈసీ రాంచందర్, టీఏలు సుజాత, శివప్రసాద్, సీఓలు గురుచరణ్ సింగ్, రాజేశ్వరి, జిల్లా జేఏసీ నాయకులు, ఎస్ఆర్‌డీఎస్ ఎఫ్‌టీఈ ఉద్యోగులు, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వర్షాలపై మంత్రి కోమటి రెడ్డి ఆరా

**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచన**

హైదరాబాద్,జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్): తెలంగాణలో రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాల వల్ల ముందు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలు, ఆర్ అండ్ బీ డివిజన్ల వారీగా రోడ్లు, బ్రిడ్జిలు, లో కాజ్‌వేలు, కల్వర్టుల వివరాలపై ఆరా తీశారు. ముంపు ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కల్వర్టులు, లో కాజ్‌వేలు, కోతకు గురైన రోడ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు అందరూ ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్లు, బ్రిడ్జిల వద్ద తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఫీల్డ్ రిపోర్ట్ తయారు చేయాలని, క్షేత్రస్థాయి ఇంజినీర్లతో మొబైల్ ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని వెల్లడించారు. ఈఎన్సీ నుంచి ఏఈ వరకూ అందరు పూర్తి అలెర్ట్‌గా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# గోమాంసం..చరిత్ర ఏం చెబుతోంది?






**వేదకాలం నుంచి ఆధునిక భారతం వరకు ఆహార సంస్కృతి,సామాజిక వ్యవస్థ,మత విశ్వాసాల్లో వచ్చిన మార్పులపై పరిశోధకుల విశ్లేషణ**

**భారతదేశంలో గోమాంసం అంశం ఎందుకు చర్చనీయాంశం? : డాక్టర్,బరిగెల శివ**

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

భారతదేశంలో గోమాంసం (బీఫ్) అంశం కేవలం ఆహారపు అలవాట్లకు సంబంధించినది మాత్రమే కాదు. ఇది చరిత్ర, మతం, సంస్కృతి, కుల వ్యవస్థ, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిణామాలతో ముడిపడి ఉన్న సంక్లిష్ట అంశంగా పరిగణించబడుతోంది. ఈ విషయంపై చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలు, మతపండితులు వేర్వేరు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

**కేరళలో హిందువులు కూడా గోమాంసం ఎందుకు తీసుకుంటారు?**

కేరళలో గోమాంసం లేదా ఎక్కువగా బఫెలో (పోతు) మాంసం హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు సహా వివిధ వర్గాల ప్రజల ఆహారంలో భాగంగా ఉంది. దీనికి స్థానిక ఆహార సంస్కృతి, చారిత్రక పరిణామాలు, ఆర్థిక పరిస్థితులు ప్రధాన కారణాలుగా పరిశోధనలు సూచిస్తున్నాయి. కేరళలో ఉత్తర భారతదేశంలో కనిపించే గోరక్షణ రాజకీయాల ప్రభావం తక్కువగా ఉండడం, శతాబ్దాలుగా వివిధ మతాల ప్రజల సహజీవనం, గల్ఫ్ దేశాలతో ఏర్పడిన సంబంధాల కారణంగా మాంసాహార సంస్కృతి మరింత విస్తరించిందని పరిశోధకులు పేర్కొంటున్నారు.

**ఇతర రాష్ట్రాల్లో పరిస్థితి ఎలా ఉంది?**

పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలు, గోవా, దక్షిణ భారతంలోని కొన్ని ప్రాంతాల్లో కూడా స్థానిక సంప్రదాయాలు, ఆర్థిక పరిస్థితులు, వ్యవసాయ ఆధారిత జీవన విధానం కారణంగా కొంతమంది హిందువులు గోమాంసం లేదా బఫెలో మాంసాన్ని ఆహారంగా తీసుకుంటున్నారు.

**దళిత సమాజంలో గోమాంస వినియోగానికి చారిత్రక కారణాలు**

సామాజిక చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం, దళిత సమాజంలో గోమాంస వినియోగానికి ప్రధాన కారణం ఆర్థిక పరిస్థితులు, కుల వ్యవస్థలో వారికి అప్పగించబడిన వృత్తులు. చనిపోయిన పశువులను తొలగించే బాధ్యత దళిత వర్గాలపై ఉండటంతో, లభ్యమయ్యే మాంసాన్ని ఆహారంగా వినియోగించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తన “ది అన్‌టచబుల్స్” గ్రంథంలో గోమాంస వినియోగం, అంటరానితనం మధ్య ఉన్న చారిత్రక సంబంధంపై తన విశ్లేషణను వివరించారు.

**ఆవును పవిత్రంగా భావించే సంప్రదాయం ఎలా బలపడింది?**

వేదానంతర కాలంలో బౌద్ధం, జైనం ప్రభావంతో అహింస భావన బలపడింది. వ్యవసాయంలో ఆవు ప్రాధాన్యం పెరగడం, ధర్మశాస్త్రాలు, స్మృతులు, పురాణాల ప్రభావంతో గోవును పవిత్రంగా భావించే సంప్రదాయం మరింత విస్తరించింది. 19వ శతాబ్దంలో గోరక్షణ ఉద్యమాల ప్రభావంతో ఆవు హిందూ ధార్మిక గుర్తింపులో కీలక స్థానాన్ని సంపాదించింది.

**వేదాల్లో గోమాంస ప్రస్తావనలు ఉన్నాయా?**

కొంతమంది చరిత్రకారుల ప్రకారం ఋగ్వేదం, తైత్తిరీయ బ్రాహ్మణం, శతపథ బ్రాహ్మణం, బృహదారణ్యక ఉపనిషత్తు వంటి ప్రాచీన గ్రంథాల్లో గోవు, ఎద్దు, జంతు బలులు, మాంసాహారానికి సంబంధించిన కొన్ని ప్రస్తావనలు కనిపిస్తాయి. అయితే ఈ వ్యాఖ్యానాలపై పండితుల మధ్య ఏకాభిప్రాయం లేదు. కొందరు వాటిని ప్రత్యక్ష ఆధారాలుగా పేర్కొనగా, మరికొందరు అవి యజ్ఞ సందర్భాలు, బంజరు పశువులు లేదా ప్రతీకాత్మక వ్యాఖ్యానాలని వివరిస్తున్నారు.

**మహాభారతంలో ఏముంది?**

మహాభారతంలోని రంతిదేవుని కథ, శ్రాద్ధ విధానాలకు సంబంధించిన కొన్ని భాగాల్లో గోమాంస ప్రస్తావనలు ఉన్నాయని అనేక పరిశోధకులు పేర్కొంటున్నారు. అదే సమయంలో శాంతి పర్వం, అనుశాసన పర్వం వంటి భాగాల్లో అహింసను పరమధర్మంగా ప్రశంసిస్తూ గోవును రక్షించాలనే భావన కూడా కనిపిస్తుంది. అందువల్ల మహాభారతంలో వివిధ కాలాల్లో ఏర్పడిన భిన్న ధార్మిక, సామాజిక భావనలు ప్రతిబింబించాయని పరిశోధకులు విశ్లేషిస్తున్నారు.

**వేద యజ్ఞాల్లో జంతు బలులు**

ఋగ్వేదం,యజుర్వేదం, బ్రాహ్మణ గ్రంథాల ప్రకారం ప్రాచీన వేద యజ్ఞాల్లో కొన్ని సందర్భాల్లో జంతు బలులు ఉండేవని చరిత్రకారులు పేర్కొంటున్నారు. కాలక్రమేణా బౌద్ధం, జైనం ప్రభావం, అహింసా సిద్ధాంతం, సామాజిక మార్పుల కారణంగా జంతు బలులు తగ్గిపోయి, అనేక ప్రాంతాల్లో ప్రతీకాత్మక ఆచారాలు మాత్రమే కొనసాగాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.

**చరిత్రకారుల అభిప్రాయం మతపండితుల అభిప్రాయం**

ఈ అంశంపై చరిత్రకారులు, మతపండితులు ఒకే అభిప్రాయంలో లేరు. కొంతమంది ప్రాచీన గ్రంథాల్లో గోమాంస వినియోగానికి ఆధారాలు ఉన్నాయని పేర్కొంటుండగా, మరికొందరు ఆ గ్రంథాలను భిన్నంగా వ్యాఖ్యానిస్తూ గోవు పవిత్రతకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

**ముగింపు**

భారతదేశంలో గోమాంసం అంశాన్ని ఒకే కోణంలో చూడడం సాధ్యం కాదు. ప్రాంతం, కాలం, సంప్రదాయం, కుల వ్యవస్థ, ఆర్థిక పరిస్థితులు, మత విశ్వాసాల ఆధారంగా ఆహారపు అలవాట్లు మారుతూ వచ్చాయి. అందువల్ల ఈ అంశాన్ని చరిత్ర, మతం, సమాజం, సంస్కృతి అనే అన్ని కోణాల్లో పరిశీలించడం అవసరమని అనేక మంది పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా ముగిసిన ఫోర్స్‌జీడబ్ల్యూ పింక్ ప్రీమియర్ లీగ్ 2026




బెంగళూరు జై భీమ్ న్యూస్ :

ఫోర్స్‌జీడబ్ల్యూ మహిళా విభాగం ద్వారా, ఫోర్స్‌జీడబ్ల్యూ పింక్ ప్రీమియర్ లీగ్ 2026 మొదటి సారిగా నిర్వహించింది. ఇది 16 అపార్ట్‌మెంట్ కమ్యూనిటీల నుండి 224 మంది మహిళా క్రీడాకారిణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, మహిళల క్రికెట్, క్రీడాస్ఫూర్తి మరియు సామాజిక ఐక్యతకు ఒక ఘనమైన వేడుకగా విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో 23 మ్యాచ్‌లు మరియు 46 ఇన్నింగ్స్‌లు జరిగాయి. మొత్తం 1,759 పరుగులు, 87 వికెట్లు, 161 ఫోర్లు మరియు 44 సిక్సర్లు నమోదు చేయబడ్డాయి. క్రీడాకారిణుల ప్రతిభ, జట్టు సహకారం మరియు పోటీతత్వం అందరి ప్రశంసలు అందుకున్నాయి. ఒక ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌లో, మధురమైన సంగీతం అందించిన ఈడెన్ గార్డెన్స్ జట్టు, ప్రెస్టీజ్ ట్రాంక్విలిటీ జట్టును ఓడించి మొట్టమొదటి ఛాంపియన్‌గా నిలిచింది. మంజు ధర్ ‘ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్’ మరియు ‘బెస్ట్ బ్యాట్స్‌మన్’ అవార్డులను గెలుచుకోగా, సుమన్ తివారీ ‘బెస్ట్ బౌలర్’ మరియు సుజాత బసు దత్తా ‘బెస్ట్ ఫీల్డర్’ అవార్డులను గెలుచుకున్నారు. రన్నరప్ జట్టుకు ‘ఫెయిర్ ప్లే అవార్డు’తో సత్కరించారు. ఆన్‌లైన్ ఓటింగ్ ద్వారా సుమధుర్ శిఖరం జట్టు ‘మోస్ట్ సపోర్టెడ్ టీమ్’ అవార్డును గెలుచుకుంది. ఈ కార్యక్రమానికి ఫెయిర్‌బ్రేక్ గ్లోబల్ డైరెక్టర్ శ్రీమతి విద్యా రావు, కర్ణాటక మహిళల క్రికెట్ జట్టు మాజీ క్రీడాకారిణి మరియు భారత అంధ మహిళల ప్రపంచ కప్ విజేత క్రికెట్ జట్టు కోచ్ కుమారి చందు వెంకటేశప్ప, ఎంఐ హోమ్స్ డైరెక్టర్ వై. శ్రీనివాస్ రావు, మరియు డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ – కమర్షియల్ సేల్స్ ఢ లీజింగ్ సిద్ధార్థ్ హాజరై కార్యక్రమాన్ని అలంకరించారు. ధృవీకరించబడిన అంపైర్ల బృందం అత్యంత వృత్తి నైపుణ్యం, నిష్పాక్షికత మరియు అంకితభావంతో మ్యాచ్‌లను నిర్వహించి, ప్రతి మ్యాచ్ క్రీడాస్ఫూర్తితో జరిగేలా చూశారు. ఫోర్స్‌జీడబ్ల్యూ అధ్యక్షులు లింగరాజ్ ఉర్స్ దార్శనికత మరియు ప్రోత్సాహంతో, ఫోర్స్‌జీడబ్ల్యూ వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రేయింబవళ్లు శ్రమించి, చక్కగా నిర్వహించారు. క్రీడాకారులు, కుటుంబ సభ్యులు మరియు ప్రేక్షకుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యం ఈ కార్యక్రమానికి ఒక ప్రత్యేకతను జోడించింది. మహిళల క్రీడలు, జట్టు స్ఫూర్తి మరియు సామాజిక భాగస్వామ్యాన్ని చాటిచెప్పిన ఒక చిరస్మరణీయ ఘట్టమైన ఫోర్స్‌జీడబ్ల్యూ పింక్ ప్రీమియర్ లీగ్ 2026 మొదటి సారి, భవిష్యత్ తరాలకు పటిష్టమైన పునాది వేసింది.

# జాతీయ రహదారులపై ప్రమాదకర ప్రాంతాల నిర్మూలన వేగవంతం చేయాలి

**వరంగల్ జిల్లాలో బ్లాక్‌స్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి**

**లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ**



న్యూఢిల్లీ, 30 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

జాతీయ రహదారులపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్లాక్‌స్పాట్ల (ప్రమాదకర ప్రాంతాలు) గుర్తింపు, వాటి శాశ్వత నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వేగవంతం చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఆమె లోక్‌సభలో ప్రశ్నిస్తూ, ముఖ్యంగా వరంగల్ జిల్లా గుండా వెళ్లే జాతీయ రహదారులపై గుర్తించిన ప్రమాదకర ప్రాంతాల వివరాలు, వాటి నిర్మూలనకు చేపట్టిన చర్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ కోరారు. దీనికి స్పందించిన కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 2023--2025 కాలానికి సంబంధించిన ఈ-డీఏఆర్ ప్రమాదాల డేటా ఆధారంగా, ఐఐటీ కాన్పూర్ అభివృద్ధి చేసిన కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతతో 6,358 బ్లాక్ కారిడార్లను గుర్తించినట్లు తెలిపారు. రాష్ట్రాల వారీగా ఈ వివరాలను సభకు సమర్పించామని, వరంగల్ గుండా వెళ్లే జాతీయ రహదారులపై గుర్తించిన ప్రమాదకర కారిడార్ల జాబితాను కూడా అందించినట్లు వెల్లడించారు. అయితే బ్లాక్‌స్పాట్ల నిర్మూలనకు ప్రత్యేకంగా నిధులు కేటాయించే విధానం లేదని, జాతీయ రహదారుల అభివృద్ధి, నిర్వహణ పనుల్లో భాగంగానే అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించడం మాత్రమే కాకుండా వాటి నిర్మూలనను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయడం అత్యంత అవసరమన్నారు. వరంగల్ జిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న భద్రతా పనులను వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల ప్రాణ రక్షణలో రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఉందని పేర్కొన్న ఆమె, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో శాశ్వత పరిష్కార చర్యలను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించే లక్ష్యంతో బ్లాక్‌స్పాట్ల నిర్మూలన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయడంతో పాటు అవసరమైతే అదనపు ప్రాజెక్టులకు కూడా ఆమోదం తెలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# లష్కర్ బోనాల ఉత్సవాలకు గవర్నర్‌కు మంత్రి కొండా సురేఖ ఆహ్వానం

**లోక్‌భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కలిసిన దేవాదాయ శాఖ మంత్రి**



హైదరాబాద్, 30 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గురువారం లోక్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్‌లో వైభవంగా నిర్వహించనున్న ఆషాఢ బోనాల (లష్కర్ బోనాలు) ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని గవర్నర్‌ను మంత్రి ఆహ్వానించారు. ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు గవర్నర్‌కు ఆహ్వాన పత్రికను చదివి వినిపించి, అమ్మవారి ఆశీర్వచనాలను అందజేశారు. మంత్రి వెంట దేవాదాయ, ధర్మాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, ఉజ్జయిని మహంకాళి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మనోహర్ రెడ్డితో పాటు దేవస్థాన అధికారులు పాల్గొన్నారు. లష్కర్ బోనాల ఉత్సవాలను రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# పవన్‌తో మంత్రి నిమ్మల భేటీ

**ఎల్‌నినోపై ఇరు నేతల చర్చ**

**ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలన్న పవన్**

అమరావతి,జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్):



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం భేటీ అయ్యారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై చర్చించారు. సూపర్ ఎల్‌నినో, తద్వారా రాష్ట్రంలో నెలకొన్న సాగు నీటి సంక్షోభంపై రైతుల్లో అవగాహన కల్పించాలని పవన్ సూచించారు. రైతులతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించి పరిస్థితులను వివరించాలన్నారు. సంక్షోభ నివారణకు ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణపై దృష్టి సారించాలని అన్నారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినందుకు నిమ్మలకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. నీటి విడుదలతో పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట రైతులకు సాగునీటి సమస్యకు ఊరట లభించిందని పవన్ అన్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంపై గ్రామస్థాయిలో ప్రచారం చేపట్టాలని సూచించారు. ప్రతి రైతు పీఎం ఫసల్ బీమా యోజనలో చేరేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ప్రతి నీటి బొట్టు విలువైనదే అని... నీటి వృథాను అరికట్టాలని చెప్పారు. కాలువల్లో పూడిక తొలగింపు, నీటి గట్టుల లీకేజీల నివారణపై దృష్టి సారించాలన్నారు. కాకినాడ జిల్లా, పిఠాపురంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా భుజం శస్త్రచికిత్స చేయించుకున్న పవన్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు పరామర్శించారు. త్వరగా కోలుకుని ప్రజాసేవలో మరింత చురుగ్గా పాల్గొనాలని నిమ్మల ఆకాంక్షించారు.

## చదవడం, రాయడంలో విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి





**హన్మకొండ జిల్లా/ఆత్మకూర్, 30 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేలా, చదవడం, రాయడం, భావవ్యక్తీకరణలో మెరుగైన నైపుణ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు. గురువారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి నుంచి విద్యార్థుల సంఖ్య, కొత్త ప్రవేశాలు, నమోదు శాతం పెంపు కోసం చేపడుతున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ టీచర్స్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఆధునిక బోధనా విధానాలు, విద్యార్థి కేంద్రిత అభ్యాసం, ప్రాథమిక భాషా-గణిత నైపుణ్యాల పెంపు, నిరంతర మూల్యాంకన పద్ధతులపై అందిస్తున్న శిక్షణను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల లైబ్రరీ, మధ్యాహ్న భోజన వంటగది, మరుగుదొడ్లను తనిఖీ చేసి పరిశుభ్రత, నిర్వహణపై అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏడో తరగతి ఆంగ్ల పాఠాన్ని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. భారతరత్న సర్ సి.వి. రామన్ గురించి బోధిస్తున్న సమయంలో తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్, "హూ వాస్ సీ.వి. రామన్ ?" అని ఆంగ్లంలో ప్రశ్నించగా, విద్యార్థులు "గ్రేట్ సైంటిస్ట్ " అని సమాధానం ఇవ్వడంతో వారిని "వెరీ గుడ్ " అంటూ అభినందించారు. అనంతరం విద్యార్థులతో ఆంగ్ల పాఠ్యాంశాన్ని చదివించి వారి పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యలో మెరుగైన ఫలితాలు సాధించాలంటే బోర్డుపై రాయడం మాత్రమే కాకుండా, ఉపాధ్యాయులు డిక్టేషన్ ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో స్వయంగా రాయడం, చదవడం అలవాటు పెంపొందించాలని సూచించారు. ముఖ్యంగా ఆంగ్ల భాషలో చదవడం, రాయడంపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. అలాగే పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ మహేశ్వరి, ఎంఈఓ విజయ్ కుమార్, తహసీల్దార్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల నైపుణ్యాల పెంపే లక్ష్యం..

**పర్వతగిరిలో ఆరు రోజుల శిక్షణ విజయవంతంగా ముగింపు**
**శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేయాలి**
**మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి**




**జై భీమ్ న్యూస్ పర్వతగిరి, జూలై 30:**

పర్వతగిరి మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు నిర్వహించిన ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం గురువారంతో విజయవంతంగా ముగిసింది. ఈ విషయాన్ని మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి తెలిపారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపరచడం, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధన అందించడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న నూతన బోధనా విధానాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని, తరగతి గది బోధనను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్లుగా ఉపాధ్యాయులు కిషోర్, ప్రసాద్, శ్రీధర్ సేవలందించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు.

# పరకాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి






**అధికారులకు**
**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశం**

**హన్మకొండ, 30 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

పరకాల నియోజకవర్గంలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్‌లో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల నియోజకవర్గానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, పెండింగ్ పనులు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై శాఖల వారీగా సవివరంగా చర్చించారు. సమావేశంలో డీఆర్‌డీఏ, పరకాల మున్సిపాలిటీ, నీటిపారుదల, వ్యవసాయం, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు, మిషన్ భగీరథ, వైద్య ఆరోగ్య, విద్య, విద్యుత్, మహిళా శిశు సంక్షేమ, రెవెన్యూ, మత్స్య, పశుసంవర్ధక, భూగర్భ జలాలు, డెయిరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్, గృహ నిర్మాణ, ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖల పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నిర్దేశిత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కజొన్నకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధిలోని పరకాల నియోజకవర్గ రహదారుల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు అవసరమైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీవో భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించి త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నీటి ట్యాంకులను షెడ్యూల్ ప్రకారం శుభ్రం చేస్తూ తేదీల నమోదును నిర్వహించాలని సూచించారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు ప్రతి ఇంటిలో ట్యాప్ కనెక్షన్లు ఉన్నాయా లేదా అధికారులు పరిశీలించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వంద శాతం పూర్తి అయ్యేలా గృహ నిర్మాణ శాఖ చర్యలు తీసుకోవాలని, టెక్స్టైల్ పార్కు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ల భవనాల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్, డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని, శాఖల మధ్య సమన్వయంతో ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు రవి, సంధ్యారాణి, వై.వి. గణేష్, శేషాద్రి, డీఆర్‌ఓలు శ్రీనివాస్, విజయలక్ష్మి, ఆర్డీవోలు, తహసీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని తమ శాఖల పనుల పురోగతిని వివరించారు. ఎమ్మెల్యే, కలెక్టర్లు ఇచ్చిన సూచనల మేరకు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు ఆదేశించారు.

# రైతులకు అవగాహన కల్పించడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలి





**సర్పంచులు-అధికారులు సమన్వయంతో**
**గ్రామాభివృద్ధికి కృషి చేయాలి**
**హసన్‌పర్తి మండల స్థాయి సమన్వయ సమావేశంలో**
**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హసన్‌పర్తి, 30 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం హసన్‌పర్తి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమన్వయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, పారిశుద్ధ్యం, తాగునీరు, సంక్షేమ పథకాల అమలు, విద్య, వైద్యం వంటి అంశాలపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు కీలక సూచనలు చేశారు. ఎల్‌నీనో ప్రభావం కారణంగా వర్షపాతం తీరులో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపిక విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా ఆరుతడి పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, నీటి సంరక్షణ వంటి అంశాలపై రైతులకు సర్పంచులు గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు కూడా రైతులకు సాంకేతిక సూచనలు అందిస్తూ, నష్టాలను తగ్గించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో మత్తు పదార్థాల వినియోగం పెరగకుండా యువతలో చైతన్యం తీసుకురావడం అత్యంత అవసరమని ఆయన అన్నారు. సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి గ్రామాన్ని మత్తు రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరుతున్నాయో లేదో సర్పంచులు నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామ ప్రజలకు ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించే విధానంపై ఇప్పటికే అవగాహన కల్పించినప్పటికీ, ప్రజల్లో ఇంకా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చేందుకు సర్పంచులు, అధికారులు సంయుక్తంగా ఉదయం వాకింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎక్కడా తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టి పచ్చదనాన్ని పెంపొందించాలని సర్పంచులు, అధికారులకు పిలుపునిచ్చారు. వైద్యం, విద్య, వ్యవసాయం వంటి ప్రజలకు అత్యంత అవసరమైన రంగాల్లో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, గ్రామ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ శేషాద్రి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తే ప్రభుత్వ లక్ష్యాలు సులభంగా సాధ్యమవుతాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడంతో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, మొక్కల పెంపకం, చెత్త నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న



నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ఉపాధి హామీ పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, హరితహారం, సంక్షేమ పథకాల అమలులో సర్పంచులు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. అభివృద్ధి పనుల అమలులో నాణ్యతతో పాటు పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఎంపీడీవో సుమనావాణి మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, తడి--పొడి చెత్త నిర్వహణ, మొక్కల పెంపకం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో అధికారులు గ్రామపంచాయతీలకు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు. గ్రామాల్లో తలెత్తే సమస్యలను సర్పంచులు వెంటనే అధికారుల దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంఈఓ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అశోక్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, మండలంలోని సర్పంచులు, అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, వ్యవసాయ పరిస్థితులు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు.

# భారీ వర్షాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద






### 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు
### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి

**వరంగల్, 30 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో రానున్న ఐదు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి డీజీపీ సీవీ ఆనంద్‌తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వర్ష పరిస్థితులు, ముందస్తు చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ప్రాణనష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. వరదలు, వాగులు, వంకలు, నదులు, లోతట్టు ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి జిల్లాలో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి అధికారులు జిల్లా కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయిని విడిచి వెళ్లవద్దని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో పాటు స్థానికంగా అందుబాటులో ఉన్న నాటు పడవలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రమాదకర వంతెనలు, కల్వర్టులు, జలపాతాలు, పర్యాటక ప్రాంతాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, మత్స్యకారులు, రైతులు, పశువుల కాపరులు నీటి ప్రవాహ ప్రాంతాలకు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య, విద్యుత్, రోడ్లు-భవనాలు, నీటి పారుదల శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన యంత్రాలు, జేసీబీలు, పడవలు, సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరిస్థితులను బట్టి అవసరమైతే పాఠశాలలకు సెలవులు ప్రకటించేందుకు జిల్లా అధికారులు వెంటనే నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. సమీక్షలో పలువురు జిల్లా కలెక్టర్లు తమ జిల్లాల్లో వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టాలు, రహదారుల పరిస్థితి, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టిన చర్యలను వివరించారు. పర్యాటక ప్రాంతాలు, జలపాతాల వద్ద ప్రజల రాకపోకలను నియంత్రిస్తున్నామని, వరద ప్రభావిత గ్రామాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, ఉప్పొంగుతున్న వాగులు, కల్వర్టులు దాటేందుకు ప్రయత్నించవద్దని విజ్ఞప్తి చేశారు. డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పోలీసు యంత్రాంగాన్ని ఇప్పటికే అప్రమత్తం చేసినట్లు తెలిపారు. డీజీపీ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అన్ని జిల్లాలతో సమన్వయం కొనసాగిస్తున్నామని చెప్పారు. 12 ఎస్‌డీఆర్ఎఫ్ దళాలు, 5 ఎన్‌డీఆర్ఎఫ్ దళాలు సిద్ధంగా ఉన్నాయని, అవసరమైతే జిల్లా ఎస్పీలు, కమిషనర్లు రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్, నిర్మల్, ములుగు, భద్రాచలం ప్రాంతాల్లో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు అత్యవసర సేవలకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాల్లో ప్రమాదకర రహదారులు, వంతెనలు, కల్వర్టులను తనిఖీ చేయాలని, చెరువులు, కాలువలు, నీటి వనరుల సమీపంలోని 249 పిక్నిక్ ప్రాంతాలు, నీటిమట్టం పెరిగితే ప్రమాదకరంగా మారే 167 పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఆదేశించారు. అలాగే శిథిలావస్థలో ఉన్న పాత భవనాలను గుర్తించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే ప్రజలను తరలించేందుకు తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలను సిద్ధం చేయాలని సూచించారు. నదులు, ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహంపై ఇరిగేషన్ శాఖతో సమన్వయం కొనసాగించాలని, విద్యుత్ అంతరాయాలు రాకుండా ట్రాన్స్‌కో అధికారులతో కలిసి చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్లపై చెట్లు కూలిన వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని, రైతులు, గొర్రెలు, పశువుల కాపరులకు ముందస్తు హెచ్చరికలు అందించేలా టామ్‌టామ్ నిర్వహించాలని ఆదేశించారు. డ్యామ్ భద్రత, ప్రజారోగ్యం, రహదారుల నిర్వహణ, సహాయక చర్యలకు సంబంధించిన ఎస్‌ఓపీలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.

#### జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రానున్న ఐదు రోజులపాటు భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జిల్లాలో బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల సమయంలో చెట్లు, శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత ఇళ్ల వద్ద ఉండవద్దని, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడకూడదని, సురక్షితమైన భవనాల్లోనే ఆశ్రయం పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ అంతరాయాల నివారణకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రైతులు పొలాల్లో పనులు చేసే సమయంలో వాతావరణ పరిస్థితులను గమనిస్తూ జాగ్రత్తలు పాటించాలని, ఉరుములు, మెరుపులు ఉన్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో లేదా చెట్ల కింద ఉండరాదని సూచించారు. అత్యవసర సేవల కోసం కలెక్టరేట్‌లో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు అవసరమైన సమయంలో టోల్ ఫ్రీ నంబర్: 1800 425 3424 కు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, జడ్పీ సీఈఓ రాంరెడ్డి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న గర్భిణులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ

### తొలి త్రైమాసికంలోనే రక్త పరీక్షలు చేయించుకోవాలి - డీఎంహెచ్‌వో డా. అప్పయ్య



**వరంగల్,30 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న గర్భిణుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో గురువారం గో ఇండియా స్వచ్ఛంద సంస్థ సహకారంతో జిల్లాలోని ఐదుగురు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న గర్భిణులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. అప్పయ్య, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు 10 కిలోల బియ్యం, కందిపప్పు, ఇతర పప్పు దినుసులు, గోధుమపిండి, బెల్లం, డ్రైఫ్రూట్స్ తదితర పోషకాహార వస్తువులతో కూడిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన డీఎంహెచ్‌వో డా. అప్పయ్య ప్రతి గర్భిణి గర్భధారణ తొలి త్రైమాసికంలోనే అన్ని రక్త పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా హెచ్‌ఐవీ , హెచ్‌బీఎస్ఏజీ , సిఫిలిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనల మేరకు సరైన మందులు, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే శిశువుకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించవచ్చని అన్నారు. గో ఇండియా స్వచ్ఛంద సంస్థ 'అన్మోల్' కార్యక్రమం ద్వారా గర్భిణులకు అందిస్తున్న సహాయాన్ని ఆయన అభినందించారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మదన్మోహన్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ప్రతి నెల సుమారు 1,600 మంది గర్భిణులకు హెచ్‌ఐవీతో పాటు అవసరమైన అన్ని రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి సకాలంలో ఏఆర్టీ సేవలు అందించడం ద్వారా తల్లి నుంచి శిశువుకు హెచ్‌ఐవీ సంక్రమణను పూర్తిగా నివారించవచ్చని చెప్పారు. ఈ చర్యలతో జిల్లాను 'సురక్షిత్ ప్లస్ జిల్లా'గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. విజయలక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శిరీష, ఆర్ఎంఓ డా. మంజుల, హెచ్‌ఐవీ ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్న మాధురి, డీఈఎంఓ అశోక్ రెడ్డి, గో ఇండియా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ మేరీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డిస్ట్రిక్ట్ సూపర్వైజర్ రామకృష్ణ, కమలాకర్, కరుణామైత్రి పాజిటివ్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు శిరీష, మంజులతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

### దశలవారీగా అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం
### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ



**భద్రాద్రి కొత్తగూడెం,** జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్):

పేదలకు ఇంటిచింత లేకుండా చేయాలనే ఇందిరమ్మ ఇళ్లను పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. విడతల వారీగా పేదలందరికి ఇంటికలను సాకారం చేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని, పీకల్లోతు కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం జిల్లాలోని చండ్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో 45 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్, లో - లెవల్ కాజ్‌వేను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. దీంతో రెండు దఫాలుగా ఏడు లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదవారికి మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. మూడు, నాలుగో విడతలో ప్రతి ఒక్క అర్హుడైన పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కులం, మతం, పార్టీ అని చూడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్న ఈ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ

### ఉద్యోగులకు అలర్ట్ జారీ చేసిన ట్రాఫిక్ పోలీసులు

**హైదరాబాద్,జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్):**

తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక సూచనలు జారీ చేశారు. నగరంలోని కంపెనీలు, సంస్థలు సాధ్యమైన చోట వర్క్ ఫ్రమ్ హోమ్ అమలు చేయాలని సూచించారు. గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఉద్యోగులకు విడతల వారీగా ముందస్తు లాగౌట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా చూడడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రయాణ ప్రమాదాలు తగ్గించి, రహదారులపై ట్రాఫిక్‌ను నియంత్రించే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపారు. సంస్థలు తమ కార్యాలయ స్థానం, ముందస్తు లాగౌట్ సమయాలను ట్రాఫిక్ పోలీసులకు ఈ-మెయిల్ ద్వారా తెలియజేయాలని సూచించారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని, వర్షం పడుతున్నప్పుడు జాగ్రత్తగా ప్రయాణించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

# వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం

### లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లు

న్యూఢిల్లీ,జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్):

వందేమాతరం గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లుకు లోక్‌సభ కూడా తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో ఇది చట్ట రూపం దాల్చనుంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేడు మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. జాతీయ గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించేలా నేషనల్ ఆనర్ యాక్ట్-1971 చట్టంలో మార్పుల కోసం కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగం, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని అవమానించిన వారికి ప్రస్తుతం గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. ఇకపై జాతీయ గేయాన్ని అవమానించిన వారికి కూడా ఇదే శిక్ష పడేలా చట్టంలో మార్పులు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపిన ఈ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో కేంద్రం ఈ గేయానికి మరిన్ని రక్షణలు కల్పిస్తూ తాజా బిల్లును తీసుకొచ్చింది. బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875లో ఈ గేయాన్ని రచించారు. ఆనంద్‌మఠ్ నవలలో భాగంగా తొలిసారి 1882లో ఈ గేయం ప్రచురితమైంది. ఇక ప్రభుత్వ కార్యక్రమాల్లో జాతీయ గేయం ఆలాపనకు సంబంధించి కేంద్రం ఇటీవల రాష్ట్రాలకు నూతన మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. రాజ్యసభలో ఈ బిల్లును జులై 24న ప్రవేశపెట్టగా జులై 29న ఆమోదం లభించింది. నేడు లోక్‌సభ కూడా బిల్లుకు ఆమోదం తెలిపింది. నీట్ పేపర్ లీక్ వ్యతిరేకంగా ప్రతిపక్షాల నిరసనల నడుమ రెండు సభల్లోనూ బిల్లుకు ఆమోదం లభించింది.

# రాజ్యసభకు చేరిన ప్రశ్నాపత్రాల లీకేజీ నిరోధక బిల్లు

### లీకులపై కఠిన చర్యల కోసమే బిల్లు అని చెప్పిన మంత్రి
### విద్యార్థులపై లాఠీఛార్జ్‌పై అమిత్ క్షమాపణలు చెప్పాలన్న ఖర్గే

**న్యూఢిల్లీ,జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్):**

ప్రశ్నపత్రాల లీకేజీ నిరోధానికి ప్రభుత్వం తీసుకొచ్చిన 'పబ్లిక్ పరీక్షల (అనుచిత పద్ధతుల నివారణ) సవరణ బిల్లు 2026' రాజ్యసభ ముందుకు వచ్చింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ దీనిని సభలో ప్రవేశపెట్టారు. దీనిపై ఏడు గంటల పాటు చర్చించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ప్రశ్నపత్రాల లీకులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని, ఏమాత్రం సహించే ప్రసక్తే లేదన్నారు. పిల్లల భవిష్యత్తును ప్రమాదంలో పడేయడాన్ని అనుమతించ బోమన్నారు. దేశంలోని విద్యార్థులు, యువత సంక్షేమాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వ నిబద్ధతకు ఈ బిల్లు నిదర్శనమని చెప్పారు. ఈ బిల్లును తీసుకురావడానికి ప్రధాని ఏ మాత్రం ఆలస్యం చేయలేదని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి ప్రధాని మోదీ కుర్చీ కాపాడారని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మాట్లాడుతూ.. 'నీట్ పేపర్ లీక్ వల్ల చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. పేపర్ లీక్ కాకుండా ప్రభుత్వం ఏమాత్రం ముందస్తు చర్యలు చేపట్టలేదు. 2024లోనే ఈ బిల్లును ఎందుకు తీసుకురాలేదు? దిల్లీలో విద్యార్థుల విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై అమిత్‌షా ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ ఘటనకు ఆయన బాధ్యత వహించాల్సిందేనని అన్నారు. నీట్ ప్రశ్న పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళనకు దిగిన వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారని మల్లికార్జున ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులపై బాష్పవాయువు కూడా ప్రయోగించారని తెలిపారు. పోలీసుల తీరుపై కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఇంతటి దారుణ ఘటనకు అమిత్ షాదే బాధ్యత అని స్పష్టం చేశారు. దీనిపై ఇంతవరకు అమిత్ షా ఎలాంటి ప్రకటన చేయలేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఢిల్లీ ఘటనపై నోరు విప్పి మాట్లాడాలంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఖర్గే డిమాండ్ చేశారు. పేపర్ లీక్ వల్ల విద్యార్థులు నష్టపోవాలా? అని కేంద్రాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్ కారణంగా.. చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా కేంద్రానికి ఖర్గే స్పష్టం చేశారు. విద్యార్థులకు జరిగిన నష్టాన్ని ఎవరు భర్తీ చేయాలి? అని మోదీ సర్కారును ఆయన నిలదీశారు. పేపర్ లీక్ అనేది తలదించుకోవాల్సిన అంశమని ఖర్గే అభివర్ణించారు. 2024లోనే ఈ బిల్లు ఎందుకు తీసుకురాలేదని కేంద్రాన్ని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలుపు తప్ప విద్యార్థులపై ప్రేమ లేదని కేంద్ర వైఖరిని ఎండగట్టారు. బిహార్‌లో ఆందోళనకు దిగిన విద్యార్థులపై తుపాకులు ఎక్కుబెట్టారని విమర్శించారు. ఆందోళన చేసిన యువత ఉగ్రవాదులు కాదు కదా? అని కేంద్రానికి ఖర్గే చురకలంటించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# మట్టిగోడల నుండి మహానగరం దాకా...

**డాక్టర్ తిప్పర్తి యాదయ్య స్ఫూర్తిదాయక జీవన ప్రస్థానం**

**హైద్రాబాద్, 39 జూలై 2026(జై భీమ్ న్యూస్)**



మట్టిగోడల పాఠశాల నుంచి మహానగర పాలనలో అత్యున్నత బాధ్యతలు నిర్వహించే స్థాయికి ఎదిగిన డాక్టర్ తిప్పర్తి యాదయ్య జీవితం నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుంది. పేదరికం, కష్టాలు, అవరోధాలను అధిగమించి పట్టుదలతో ముందుకు సాగితే లక్ష్యాలను సాధించవచ్చని ఆయన జీవిత ప్రయాణం చాటిచెబుతోంది. జూలై 31న మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ (జీహెచ్ఎంసీలో జాయింట్ కమిషనర్ హోదా)గా పదవీ విరమణ చేయనున్న సందర్భంగా ఆయన సేవలను పలువురు కొనియాడుతున్నారు. నల్లగొండ జిల్లా చందూరు మండలం దోనిపాముల గ్రామానికి చెందిన తిప్పర్తి యాదయ్య, నిరుపేద కుటుంబంలో జన్మించారు. తోలు శుభ్రం చేసే వృత్తి చేసిన కుటుంబంలో పుట్టిన ఆయన మట్టిగోడల పాఠశాలలో చిరిగిన బట్టలతో విద్యాభ్యాసం ప్రారంభించారు. మూడో తరగతి వరకు గ్రామంలో చదివిన అనంతరం, నాలుగో తరగతి కోసం ఆరు కిలోమీటర్ల దూరంలోని బంగారిగడ్డకు నడిచి వెళ్లి చదువుకున్నారు. తరువాత నల్లగొండలో హాస్టల్ సీటు దొరకక కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ఉంటూ స్వయంగా వంట చేసుకుంటూ, రాత్రిళ్లు రైస్ మిల్లులో పని చేసి వచ్చిన డబ్బులతో చదువును కొనసాగించి మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. డాక్టర్ కావాలనే లక్ష్యంతో ఇంటర్‌లో బైపీసీ చదివినా అవకాశం రాక నాగార్జున కళాశాలలో బీఎస్సీలో చేరారు. విద్యార్థి దశలో రాడికల్ విద్యార్థి సంఘం, అనంతరం ఏఐఎస్ఎఫ్‌లో రాష్ట్ర స్థాయి నాయకుడిగా పనిచేస్తూ సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకున్నారు. పూర్తి స్థాయి విద్యార్థి ఉద్యమాల్లో పనిచేస్తున్న సమయంలో విద్యార్థి నాయకురాలు వట్టేపు సౌజన్యతో పరిచయం ఏర్పడి, పెద్దల సమ్మతితో 1984లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ కామ్రేడ్ ధర్మభిక్షం ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. 1991 డిసెంబర్‌లో హెల్త్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన యాదయ్య, భార్యకు కూడా ఉద్యోగం వచ్చినప్పటికీ మరో నిరుద్యోగికి అవకాశం దక్కాలనే ఉన్నత భావనతో ఆమె ఉద్యోగాన్ని పరస్పర అంగీకారంతో తిరస్కరించారు. 1994లో ఎంఆర్‌పీఎస్ జిల్లా సమన్వయకర్తగా పనిచేస్తూ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం తాండూరుకు బదిలీ అయిన ఆయన, షాబాద్ బండల క్వారీల్లో పనిచేసే కార్మికుల పిల్లలకు స్వయంగా ట్యూషన్లు ఏర్పాటు చేసి చదివించారు. వారి పదో తరగతి ఫలితాలు మెరుగుపడటంతో అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అజయ్ జైన్ ప్రత్యేకంగా ప్రశంసాపత్రం అందజేశారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు దూరవిద్య ద్వారా ఉన్నత విద్యను అభ్యసించిన యాదయ్య, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ సోషియాలజీ పూర్తి చేసి, “హైదరాబాద్--సికింద్రాబాద్ జంట నగరాల మురికివాడల నివాసితులలో ఆరోగ్య అవగాహన పద్ధతులు” అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. 2002లో హైదరాబాద్‌కు బదిలీ అయిన తరువాత మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. తెలంగాణ మున్సిపల్ కార్మిక ఉద్యోగుల సంఘాన్ని స్థాపించి పదవీ విరమణ వరకు అధ్యక్షుడిగా కొనసాగారు. తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్‌గా సేవలందించారు. సకల జనుల సమ్మె సమయంలో ఉద్యమానికి అండగా నిలిచి పలు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆయన సేవలు విశేషమైనవి. ఐక్యరాజ్యసమితి అనుబంధ ప్రపంచ శాంతి సంఘం కార్యక్రమాల్లో భారత ప్రతినిధిగా పలు దేశాల్లో జరిగిన సమావేశాలకు హాజరయ్యారు. 2005, 2010 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధికారి పురస్కారాలు, ఇందిరాగాంధీ జాతీయ సమైక్యత అవార్డు, భారతీయ దళిత సాహిత్య అకాడమీ సేవారత్న అవార్డు (2016), అఖిల భారత శాంతి సంఘీభావ అవార్డు (2017)తో పాటు అనేక ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నారు. మట్టిగోడల పాఠశాల నుంచి మహానగర పాలనలో ఉన్నతాధికారిగా ఎదిగిన డాక్టర్ తిప్పర్తి యాదయ్య జీవితం కష్టాలను అవకాశాలుగా మలచుకున్న అసాధారణ ప్రస్థానంగా నిలిచింది. అభ్యుదయ, వామపక్ష, దళిత ఉద్యమాలకు మార్గదర్శకుడిగా, సమాజ సేవకుడిగా, నిబద్ధత కలిగిన అధికారిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ ఉ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ (జీహెచ్ఎంసీ) చిదురాల యాకస్వామి పేర్కొన్నారు.

# బెంగాల్లో మాజీ డ్రైవర్ ఇంట్లో నోట్ల కట్టలు

**సుమారు రూ.28 కోట్ల నగదు, 15 కిలోల పసిడి స్వాధీనం**

**5 కౌంటింగ్ మెషిన్లు పెట్టినా విఫలమైన అధికారులు**

**కోల్‌కతా,జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్):**

పశ్చిమ బెంగాల్‌లోని ఓ మాజీ డ్రైవర్ ఇంట్లో పెద్దఎత్తున నగదు, బంగారం బయటపడటం తీవ్ర దుమారం రేపుతోంది. బీర్‌భూమ్ జిల్లాలో మినార్ మొండల్ అనే విశ్రాంత బస్సు డ్రైవర్ నివాసంలో పోలీసులు నిర్వహించిన సోదాల్లో ఇప్పటివరకు సుమారు రూ.28 కోట్ల నగదు, 15 కిలోల పసిడి స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు వెల్లడించారు. నోట్ల కట్టలు భారీగా ఉండటంతో.. వాటిని లెక్కించే క్రమంలో 5 కౌంటింగ్ మెషీన్లు విఫలమైనట్టు తెలుస్తోంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. తులు మొండల్ అనే శిలల వ్యాపారికి మినార్ మొండల్ బంధువు. తులు మొండల్.. తృణమూల్ కాంగ్రెస్ మాజీ నేత అనుబ్రత మొండల్‌కు సన్నిహితుడు. ఈ నేపథ్యంలో వీరు అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో సోదాలు నిర్వహించగా.. తొలుత రూ.5.5 కోట్ల నగదు, 15 కిలోల బంగారం లభించాయి. ఆ తర్వాత తనిఖీలు కొనసాగించడంతో నగదు మొత్తం సుమారు రూ.28 కోట్లకు చేరింది. ఈ ఘటనపై మినార్ మొండల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో ఈ నగదు, బంగారం తులు మొండల్‌కు చెందినదని, అక్రమ కార్యకలాపాలు నిర్వహించి పొందిన సొమ్ముగా పేర్కొన్నట్లు సమాచారం. అయితే దీనిపై అధికారులు ఇంకా ఎలాంటి అధికారిక వివరాలూ వెల్లడించలేదు. అక్రమ ఆర్థిక లావాదేవీలు, ఇసుక-రాతి మాఫియా కార్యకలాపాలతో ఈ వ్యవహారానికి సంబంధాలున్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. రాష్ట్ర రవాణా శాఖ ఉద్యోగిగా పనిచేసిన మినార్ మొండల్.. పదవీ విరమణ పొందాక వ్యాపార రంగంలోకి అడుగుపెట్టినట్టు దర్యాప్తులో వెల్లడైంది. అయితే.. ఇంత భారీగా ఆస్తులు ఎలా కూడబెట్టాడనే అంశంపై అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై రాజకీయంగానూ తీవ్ర విమర్శలు వ్యక్తమవుతుండగా.. టీఎంసీ వర్గాలు పరస్పర ఆరోపణలకు దిగాయి. నిందితులకు కొందరు పేరున్న నాయకులతో సంబంధాలున్నాయంటూ పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి, అక్రమ సంపద వెనకున్న వారందరినీ చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# మానవత్వం మసకబారుతోందా..?

**డబ్బు కోసం పరిగెత్తుతున్న సమాజం..**

**మనుషుల కోసం ఆగడం మరిచిపోయిందా?**

**స్పెషల్ స్టోరీ । సామాజిక విశ్లేషణ జై భీమ్ న్యూస్**

ఒకప్పుడు ఊరిలో ఎవరి ఇంట్లోనైనా కష్టం వస్తే మొత్తం గ్రామమే అండగా నిలిచేది. పక్కింటి పిల్లల్ని కూడా సొంత పిల్లల్లా చూసుకునే రోజులవి. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, కష్టంలో ఉన్నవారిని ఆదుకోవడం, పెద్దలకు గౌరవం ఇవ్వడం, చిన్నవారిని ప్రేమగా చూసుకోవడం... ఇవన్నీ మన సంస్కృతికి ప్రతీకలు. కానీ నేడు పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. అభివృద్ధి పెరుగుతున్న కొద్దీ మనిషి జీవితంలో సౌకర్యాలు పెరిగాయి. కానీ అదే సమయంలో మానవత్వం, అనుబంధాలు, ఆప్యాయతలు, సామాజిక బాధ్యతలు తగ్గిపోతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. నేటి ప్రపంచంలో మనిషి ఉదయం కళ్లు తెరిచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు డబ్బు, ఉద్యోగం, వ్యాపారం, సోషల్ మీడియా, వ్యక్తిగత విజయాల చుట్టూనే తిరుగుతున్నాడు. కానీ తన పక్కనే ఉన్న మనిషి ఏ పరిస్థితిలో ఉన్నాడో తెలుసుకునే సమయం మాత్రం కేటాయించడం లేదు. ప్రమాదం జరిగితే ముందు సహాయం చేయడం కంటే వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టాలనే ఆలోచన పెరుగుతోంది. ఇది మన సమాజం ఏ దిశగా వెళ్తుందో చెప్పే చేదు నిజం. ఒకప్పుడు తల్లిదండ్రుల మాటలను వేదంలా భావించేవారు. ఇప్పుడు వృద్ధాశ్రమాల్లో రోజురోజుకూ పెద్దల సంఖ్య పెరుగుతోంది. జీవితాంతం పిల్లల కోసం కష్టపడి పెంచిన



తల్లిదండ్రులు చివరికి ఒంటరితనంతో జీవించడం బాధాకరం. మరోవైపు పిల్లలు కూడా కుటుంబ సభ్యులతో మాట్లాడే సమయం కంటే మొబైల్ ఫోన్‌తో గడిపే సమయం ఎక్కువైంది. ఒకే ఇంట్లో ఉన్నా మనసులు మాత్రం దూరమవుతున్నాయి. సోషల్ మీడియా మనిషిని ప్రపంచానికి దగ్గర చేసినా, పక్కింటి మనిషికి మాత్రం దూరం చేసింది. వేల మంది ఫ్రెండ్స్ ఉన్నా కష్ట సమయంలో చేయి పట్టే ఒక్క నిజమైన స్నేహితుడు కూడా లేకపోవడం నేటి విషాదం. లైక్స్, షేర్స్, ఫాలోవర్ల కోసం పరితపించే పరిస్థితి ఏర్పడింది. కానీ మనిషి విలువను అతని మంచితనంతో కాకుండా, అతని ఆర్థిక స్థితి, హోదా, పేరు ప్రతిష్ఠలతో కొలవడం ప్రారంభమైంది. నేరాలు, మోసాలు, మహిళలపై దాడులు, చిన్నారులపై దారుణాలు, మత్తు పదార్థాల వినియోగం, రోడ్డు రేజ్, కుటుంబ కలహాలు... ఇవన్నీ సమాజంలో పెరుగుతున్న అసహనానికి అద్దం పడుతున్నాయి. సహనం తగ్గిపోవడం, కోపం పెరగడం, చిన్న సమస్యలకే ప్రాణాలు తీసుకునే స్థాయికి వెళ్లడం అత్యంత ప్రమాదకర పరిణామం. సమాజం మారాలంటే కేవలం ప్రభుత్వాలు చట్టాలు చేయడం సరిపోదు. ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించాలి. ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు మార్కులు మాత్రమే కాదు, మానవత్వం కూడా నేర్పాలి. ప్రతి ఉపాధ్యాయుడు పుస్తక పాఠాలతో పాటు జీవిత విలువలను బోధించాలి. ప్రతి యువకుడు తన జీవితంలో ఒక మంచి పని చేయాలని సంకల్పించాలి. ప్రతి కుటుంబం రోజుకు కనీసం కొంత సమయం కలిసి మాట్లాడుకునే అలవాటు పెంచుకోవాలి. రోడ్డు మీద ప్రమాదంలో ఉన్నవారికి సహాయం చేయడం, ఆకలితో ఉన్నవారికి భోజనం పెట్టడం, రక్తదానం చేయడం, అవయవదానంపై అవగాహన పెంచడం, పర్యావరణాన్ని కాపాడడం, చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా



పరిశుభ్రత పాటించడం, మహిళలను గౌరవించడం, పెద్దలను ఆదరించడం... ఇవి చిన్న పనులే అయినా సమాజంపై పెద్ద ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా యువత తమ శక్తిని ద్వేషం, ట్రోలింగ్, అసత్య ప్రచారాల కోసం కాకుండా సేవా కార్యక్రమాలు, విద్య, ఉపాధి, ఆవిష్కరణలు, సామాజిక చైతన్యం కోసం వినియోగించాలి. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. వారు మారితే సమాజం మారుతుంది. సమాజం మారితే దేశం మారుతుంది. మతం, కులం, రాజకీయాలు, ప్రాంతం పేరుతో మనుషులను విడదీయడం కంటే మనిషిని మనిషిగా చూడడం నేర్చుకోవాలి. భిన్న అభిప్రాయాలు ఉండొచ్చు, కానీ ద్వేషం ఉండకూడదు. విభేదాలు ఉండొచ్చు, కానీ వైరం ఉండకూడదు. ప్రేమ, పరస్పర గౌరవం, సహనం, సేవా భావం ఉన్న చోటే నిజమైన నాగరిక సమాజం ఉంటుంది. నేటి తరానికి అత్యవసరమైన పాఠం సాంకేతిక పరిజ్ఞానం కాదు... మానవత్వం. సంపాదన అవసరమే... కానీ మనిషిని కోల్పోయేంత కాదు. విజయం గొప్పదే... కానీ విలువలను వదిలేసేంత కాదు. “ఇతరుల జీవితాల్లో వెలుగు నింపగలిగిన వ్యక్తే నిజమైన విజయవంతుడు. మనం మారితే కుటుంబం మారుతుంది... కుటుంబం మారితే సమాజం మారుతుంది... సమాజం మారితే దేశం మారుతుంది.”

**– రఘు గొర్రెకుంట జై భీమ్ న్యూస్ రిపోర్టర్ పర్వతగిరి**

# ప్రపంచ మానవ, బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమం







**హసన్‌పర్తి, 30 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ప్రపంచ మానవ మరియు బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హసన్‌పర్తి మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలు వంగపహాడ్, సిద్ధాపురంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఎంఎం సాంఘిక సేవా సమితి మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో, హనుమకొండ ఉమెన్ హబ్ సహకారంతో నిర్వహించిన ఈ సమావేశానికి పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, భాస్కర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా జూలై 30ను మానవ మరియు బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతులు అపరిచితుల మాయమాటలకు, ఉద్యోగాలు, మ్యాట్రిమోనీ, సోషల్ మీడియా ద్వారా వచ్చే తప్పుడు ఆఫర్లకు మోసపోవద్దని సూచించారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), స్నాప్‌చాట్, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల్లో తెలియని వ్యక్తులతో సంబంధాలు పెట్టుకోవద్దని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు, గంజాయి, సిగరెట్లు, గుట్కా, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, వీటి వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగం ఎక్కడైనా కనిపిస్తే వెంటనే 1908కు సమాచారం అందించాలని సూచించారు. మానవ అక్రమ రవాణా ద్వారా అమాయకులను కిడ్నాప్ చేసి అవయవాల అక్రమ రవాణాకు పాల్పడే ముఠాలు పనిచేస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎస్ఐ రవి పేర్కొన్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణాతో పాటు సైబర్ నేరాలు, లైంగిక వేధింపులు, సోషల్ మీడియా మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పుట్టినరోజు వేడుకలు, కూల్‌డ్రింక్స్‌లో మత్తు పదార్థాలు కలిపి యువతను మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. గంజాయి, డ్రగ్స్, హెరాయిన్, స్మోకింగ్ వంటి మత్తు పదార్థాలు జీవితాలను నాశనం చేస్తాయని హెచ్చరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ఏదైనా సైబర్ మోసం జరిగినట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి మానవ మరియు బాలల అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమ రవాణా నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి ఎస్ఐ రవి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్ఐ సుధాకర్, ఎస్ఎంఎం సాంఘిక సేవా సమితి కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్, హనుమకొండ ఉమెన్ హబ్ కోఆర్డినేటర్ కళ్యాణి, సఖి వన్ స్టాప్ సెంటర్ లీగల్ అడ్వైజర్ శ్రీదేవి, షేర్ ఎన్జీవో కోఆర్డినేటర్ శిరీష, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, భాస్కర్, ఉపాధ్యాయులు స్వర్ణలత, మానస, భారతి, జమున, చామంతి, పోలీసులు, కాకతీయ యూనివర్సిటీ ఎంఎస్‌డబ్ల్యూ విద్యార్థులు, సుమారు 200 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో ప్రధాని రాజీనామా లేఖ

**ఫేక్ లేఖగా గుర్తించిన కేంద్ర సంస్థ పిఐబి**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన**

న్యూఢిల్లీ,జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేసినట్లు ఆయన సంతకంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేఖ పూర్తిగా ఫేక్ అని కేంద్ర ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం నిర్ధారించింది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అలాంటి లేఖ ఏదీ విడుదల కాలేదని, మోదీ కూడా దానిపై సంతకం చేయలేదని స్పష్టం చేసింది. నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ ఫేక్ లెటర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అధికారిక వర్గాల నుంచి నిర్ధారణ చేసుకోకుండా ఇలాంటి సందేశాలను నమ్మకూడదని, ఫార్వర్డ్ చేయకూడదని 'ఎక్స్' వేదికగా పీఐబీ సూచించింది. 'ప్రధాని సంతకంతో ప్రచారంలో ఉన్న లేఖ పూర్తిగా ఫేక్. తప్పుడు పత్రాలు, నకిలీ మెసేజ్‌ల ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం, తప్పుగా ప్రచారం చేయడం, కొన్ని సందర్భాల్లో ఆర్థిక మోసాలకు పాల్పడటం జరుగుతుంది' అని తెలిపింది. వైరల్ పోస్టులను ఆధారంగా చేసుకుని వ్యక్తిగత, ఆర్థిక వివరాలను షేర్ చేసుకోవద్దని, పెట్టుబడుల వంటి నిర్ణయాలు తీసుకోవద్దని పౌరులకు సూచించింది పీఐబీ. అనుమానాస్పద పోస్టులు, నకిలీ పత్రాలు కనిపిస్తే పీఐబీ ఫ్యాక్ట్ చెక్ బృందానికి వాట్సాప్ లేదా ఈ-మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరింది. కృత్రిమ మేధ ఆధారిత నకిలీ కంటెంట్, ఫోర్జరీ పత్రాలు పెరుగుతున్న నేపథ్యంలో ఏ సమాచారాన్నైనా అధికారిక వర్గాలు ధ్రువీకరించాకే నమ్మాలని అధికారులు సూచిస్తున్నారు.

# తెలంగాణ విద్యారంగం బలోపేతానికి కృషి





**కార్పోరేట్‌కు దీటుగా పాఠశాలల అభివృద్ధి**
**పిల్లల భవిష్యత్ తీర్చి దిద్దేందుకే విద్యాశాఖ చూస్తున్నా**
**పిల్లలను హాస్టళ్లలో వేయడంతో దెబ్బతింటున్న కుటుంబ బంధాలు**
**మండలం క్లస్టర్‌గా విద్యా ప్రణాళిక రూపొందిస్తున్నాం**
**ఉపాధ్యాయుల పదోన్నతలపై అనుమానాలు వద్దు**
**2034 వరకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటా**
**సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్): తెలంగాణను విద్యాపరంగా అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్కూళ్లను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకే రాష్ట్ర బడ్జెట్‌లో ఏకంగా 9 శాతం నిధులను ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ఓట్ల రాజకీయం కోసం కాకుండా, పిల్లల బంగారు భవిష్యత్తును దిద్ది తీర్చాలనే ఏకైక లక్ష్యంతోనే విద్యాశాఖ బాధ్యతలను తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. గతంలో ఉన్నవారు ఇరిగేషన్ శాఖను ఎంచుకుంటే, నేను విద్యాశాఖ బాధ్యతను నా వద్దే ఉంచుకున్నా. 80 వేల పుస్తకాలు చదివానన్న నాయకుడి కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది. కానీ నా ప్రాధాన్యత ప్రాజెక్టులు కావు, పిల్లల చదువులే అని సీఎం అన్నారు. లక్షల మంది ఇంజనీరింగ్ పట్టాలు పొందుతున్నా, ఉద్యోగానికి దరఖాస్తు రాసుకోలేని పరిస్థితి రాకూడదని, విద్యా ప్రమాణాలను పెంచడమే తమ నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. చిన్నతనంలోనే పిల్లలను హాస్టళ్లలో వేయడం వల్ల కుటుంబ సంబంధాలు దెబ్బ తింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒంటరిగా పెరిగే పిల్లలు పెద్దయ్యాక తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులే తల్లిదండ్రుల స్థానంలో ఉండి పిల్లలకు సరైన మార్గదర్శనం చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయంగా, ప్రతి మండలాన్ని ఒక క్లస్టర్‌గా తీసుకుని విద్యా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. విద్యాబోధనలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ఏటా 10 నుండి 12 మంది ఉపాధ్యాయులను 'స్టడీ లీవ్'పై విదేశాలకు పంపిస్తామని ప్రకటించారు. టీచర్ల ప్రమోషన్లు, బదిలీల బాధ్యతను తానే చూసుకుంటానని, అడగకుండానే ఒకటో తేదీన జీతాలు వేస్తున్నామని గుర్తుచేశారు. ఇదే క్రమంలో తన రాజకీయ ప్రస్థానంపై స్పందిస్తూ 2034 వరకు నేనే సీఎంగా ఉంటాను, ఎలాంటి సందేహాలు వద్దని ధీమా వ్యక్తం చేశారు. దీనిపై ఎవరూ ఎలాంటి అనుమానాలు, డౌట్లు పెట్టుకోవాల్సిన అవసరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఫిన్‌లాండ్, జర్మనీ పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఉపాధ్యాయుల బృందంతో ఇవాళ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ లో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్వహణలో తాము మానవత్వంతో వ్యవహరిస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులతో మాట్లాడిన సీఎం, వారి సమస్యల పరిష్కార బాధ్యతను పూర్తిగా తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రమోషన్లు, బదిలీలు ఇంటికే వస్తాయని, ఉపాధ్యాయులు కేవలం విద్యార్థుల భవిష్యత్తు, బడులలో సౌకర్యాల పైనే దృష్టి పెట్టాలని కోరారు. ఐఏఎస్ అధికారులనైనా సులభంగా బదిలీ చేయవచ్చుని, కానీ టీచర్ వ్యవస్థ అత్యంత శక్తివంతమైనదని కొనియాడారు. బడులలోని పిల్లల సమస్యలపై తనతో చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడులలో చదివితే ఏం అవుతావు?' అని ఎవరైనా అడిగితే, 'తెలంగాణ సీఎం అవుతాను' అని పిల్లలు ధైర్యంగా చెప్పాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తాను స్వయంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని, ఎలాంటి మంత్రి పదవి అనుభవం లేకపోయినా ఈరోజు సమర్థవంతంగా రాష్ట్రాన్ని పాలిస్తున్నానని గుర్తుచేశారు. ఇటీవల తాను హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నానని చెబుతూ, కేవలం తెలివి ఉంటే సరిపోదని, క్రమశిక్షణే మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని నొక్కి చెప్పారు. ఉపాధ్యాయులు అడగకపోయినా 2024 జనవరి నుంచి ప్రతినెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి కూడా సమయానికి వేతనాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే హాస్టళ్లలో డైట్, కాస్మోటిక్ ఛార్జీలను సైతం పెంచామని వివరించారు. అమెరికాపైనే కాకుండా జర్మనీ, జపాన్ వంటి దేశాల వైపు దృష్టి సారించాలని, భాష అనేది కేవలం ఒక సంభాషణ మాధ్యమం మాత్రమేనని పేర్కొన్నారు. ప్రతి ఆరు నెలలకొకసారి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై సమస్యలు పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇకపోతే ప్రధానమంత్రి నరేంద్రమోదీ అప్పులు ఎక్కువగా చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందరూ ప్రధాన మంత్రుల కంటే మోదీ అప్పులు ఎక్కువ చేశారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకూ రూ.51లక్షల కోట్ల అప్పు ఉందని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు ప్రధాని రూ.151లక్షల కోట్ల అప్పులు చేశారని తెలిపారు. విమర్శలు గుర్తు చేసుకుంటూ ఉంటే మనం మనుగడ సాధించలేమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావుకి సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. విద్యావ్యవస్థ తమ హయాంలో బలపడిందని తెలిపారు. 28వ స్థానంలో ఉన్న మన రాష్ట్రం ఇప్పుడు దేశంలో 18వ స్థానానికి చేరిందని వ్యాఖ్యానించారు. తాను ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. విద్యాశాఖకు మంత్రి లేరని.. తాను రాజీనామా చేయాలని ప్రతిపక్షాల నేతలు అంటున్నారని అన్నారు. విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్, స్నాక్స్ పెట్టినందుకు రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. తాను కూడా మెళకువలు నేర్చుకోవడానికి హార్వర్డ్ వెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

# అంగన్‌వాడీ వ్యవస్థ మరింత బలోపేతం

**అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాల స్వీకరణ**
**జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సుల నిర్వహణ**
**అధికారులతో సమీక్షించిన మంత్రి సీతక్క**

**హైదరాబాద్,జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్):**

అంగన్‌వాడీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అందులో భాగంగా అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాలు, సూచనలు స్వీకరించేందుకు జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై మంత్రి సీతక్క ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సమస్యలను తక్షణమే గుర్తించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీచర్లు, ఆయాలకు అందించే నూతన యూనిఫామ్‌లను పరిశీలించి, అక్టోబర్ మొదటి వారంలోగా వాటిని సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం 17 ఉన్న శిశు దత్తత కేంద్రాలను విస్తరించి ప్రతి జిల్లాలోనూ ఒక అడాప్షన్ సెంటర్ ఉండేలా చూడాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు ఇచ్చామని అధికారులు తెలిపారు. మిగతా జిల్లాల్లో కలెక్టర్లతో మాట్లాడి నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు అందుతున్న పోషకాహారం, వారి ఎదుగుదలపై శాంపిల్ సర్వే నిర్వహించి నివేదిక అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ నిధులు ల్యాప్స్ కాకుండా పూర్తి స్థాయిలో వినియోగించాలని అధికారులకు నిర్దేశిరచారు. అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. సచివాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు జిల్లాల వారీగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో సదస్సులు నిర్వహించి వారి సూచనలు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, ఆయాల యూనిఫార్మ్‌లను అక్టోబర్ మొదటి వారంలోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అడాప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17 అడాప్షన్ సెంటర్లు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు జారీ కాగా మిగిలిన జిల్లాల్లో కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల పోషకాహారం, ఎదుగుదలపై శాంపిల్ సర్వే నిర్వహించి, దాని ఆధారంగా పోషకాహార కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని పేర్కొన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు లాప్స్ కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి రూపాయిని సమర్థవంతంగా వినియోగించాలని మంత్రి అధికారులకు సూచించారు.



# ఎగుమతుల వృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

**అనుకూలమైన విధానాల అమలుపై దృష్టి**
**ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో సంజయ్ జాజు**

**హైదరాబాద్,జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్):**

రాష్ట్రంలో ఎగుమతుల వృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, కొత్త మార్కెట్ల అన్వేషణ, ఎగుమతులకు అనుకూలమైన విధానాల అమలుపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. ÷ాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సి.ఎస్. అధ్యక్షతన రాష్ట్ర ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిశ్రమలు, తయారీ (మ్యానుఫ్యాక్చరింగ్) యూనిట్లు, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, ఫార్మాస్యూటికల్స్, హస్తకళలు, ఐటీ ఆధారిత సేవలు తదితర రంగాల ఎగుమతులను మరింత ప్రోత్సహించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. గుమతుల ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మరింత ఊతమివ్వడంతో పాటు తెలంగాణను దేశంలోని ప్రముఖ ఎగుమతి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. త ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం నుంచి రూ.1,22,655 కోట్ల విలువైన ఎగుమతులు నమోదయ్యాయని అధికారులు సమావేశంలో తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులు, ఉద్యానవన పంటలు (హార్టికల్చర్), పౌల్ట్రీ ఉత్పత్తులు, వెజిటబుల్ సీడ్స్, రెడ్ చిల్లీ తదితర రంగాల్లో ఎగుమతులను గణనీయంగా పెంచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పర్యాటక, సంస్కృతి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, రవాణా శాఖ కమిషనర్ ఇల్లంబర్తి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ డా.జి.ముకుంద రెడ్డి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ఎగుమతుల ప్రోత్సాహక సంస్థల ప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మందుగుండు సామాగ్రి వివరాలు భద్రపరచండి

**సుప్రీంలో పెల్లెట్ గన్స్ వినియోగంపై విచారణ**

న్యూఢిల్లీ,జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్): జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో ఢిల్లీ పోలీసులు పెల్లెట్ గన్స్ వినియోగంపై వివాదం నడుస్తోంది. దీనిపై గురువారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. జనసమూహాన్ని నియంత్రించే సమయంలో పోలీసుల బలప్రయోగం ఎలా ఉండాలనే అంశంపై అమలులో ఉన్న గ్రేడెడ్ యూజ్ ఆఫ్ ఫోర్స్ స్టాండింగ్ ఆర్డర్‌ను కోర్టు ముందు సమర్పించాలని ఆదేశించింది. వాడటానికి స్పష్టమైన రూల్స్ ఉండాలని జస్టిస్ బాగ్చీ వ్యాఖ్యానించారు. అదే సమయంలో పెల్లెట్ గన్స్‌నూ పూర్తిగా నిషేధించలేమని చెప్పింది. మరోవైపు పిటిసనర్ల తరుపుణ న్యాయవాది వాదిస్తూ.. ప్రస్తుతం అమలులో ఉన్న మార్గదర్శకాల్లో నిరసనల సమయంలో మెటాలిక్ పెల్లెట్ గన్స్ వినియోగానికి అనుమతి లేదని పేర్కొన్నారు. అయినప్పటికీ అలాంటి ఆయుధాలు వాడకంపై పోలీసుల చర్యలపై విచారణ కోరారు. ఈ వాదనల్ని పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం, క్రౌడ్ కంట్రోల్‌లో బలప్రయోగానికి సంబంధించిన అధికారికి స్టాండింగ్ ఆర్డర్‌ను రికార్డ్‌లో ఉంచాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. అత్యవసర పరిస్థితుల్లో పెల్లెట్ గన్స్ వాడే అధికారం పోలీసులకు ఉందని చెప్పింది. ఇదే సమయంలో పోలీసులు వాడిన మందుగుండు సామాగ్రికి సంబంధించిన వివరాలు భద్రపరచాలని ఆదేశించింది. పెల్లెట్ గన్స్ కాల్పుల్లో గాయపడిన వారికి పూర్తి న్యాయ సహాయం అందించాలని లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌ను ఆదేశించింది. ఈ కేసు విచారణలో ఢిల్లీ పోలీసులు సమర్పించే స్టాండింగ్ ఆర్డర్, పె÷-లలెట్ గన్ వినియోగంపై కోర్టు చేపట్టే పరిశీలన కీలకంగా మారే అవకాశం ఉంది.

## ఎన్నికల్లో గెలవకుండా మంత్రిగా ఇంకెంతకాలం

**వరుసగా రెండుసార్లు మంత్రిగా కొనసాగడం సరికాదు**
**బీహార్ మంత్రి దీపక్ ప్రకాశ్‌ను ఉద్దేశించి సుప్రీం వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్): ఎన్నికల్లో గెలవని వ్యక్తిని ఇంకెంతకాలం మంత్రిగా కొనసాగిస్తారని బిహార్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఆ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దీపక్ ప్రకాశ్ ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసింది. ఆరు నెలల గడువు ముగిసిన తర్వాత కూడా ఆ పదవిలో కొనసాగించడంపై సమాధానం చెప్పాలని సమ్రాట్ చౌధరీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. సాధారణంగా ఎన్నికల్లో గెలవని వ్యక్తులు రాష్ట్ర మంత్రిగా నియమితులైతే.. వారు ఆరునెలల్లోగా ఏదో ఒక నియోజకవర్గం నుంచి గెలివాల్సి ఉంటుంది. లేదా శాసనమండలి సభ్యుడిగానైనా ఎన్నిక కావాలి. కానీ దీపక్ ప్రకాశ్ 2025 నవంబర్‌లో పంచాయతీ రాజ్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. తొలుత ఏప్రిల్ 25, 2026 వరకు మంత్రిగా కొనసాగారు. అప్పుడు నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంతో క్యాబినెట్ మొత్తం రద్దయింది. తర్వాత సమ్రాట్ చౌధరీ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయగా.. దీపక్ మళ్లీ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మధ్యలో 22 రోజులు ఏ పదవీలో లేరు. అంటే నిరవధికంగా ఆరునెలల పాటు దీపక్ మంత్రిత్వ బాధ్యతల్లో లేనట్లయ్యింది. సాధారణంగా ఆరు నెలల్లోపు శాసనసభకు ఎన్నిక కాకపోతే.. మంత్రి పదవిని కోల్పోతారు. కానీ ఇక్కడ ఒకే మంత్రి విషయంలో ఆరు నెలల గడువును రెండుసార్లు వినియోగి చడం ప్రస్తుతం వివాదాస్పదమవుతోంది. దీపక్ ఎన్నికల్లో గెలవకపోయినా ఆయనను రెండోసారి మంత్రిగా నియమించడాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని, మంత్రి పదవి కేటాయింపు చెల్లనిదిగా ప్రకటించాలని పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది చట్టాన్ని ప్రశ్నించడమే అవుతుంది. ఎన్నిక కాకుండా ఒక మంత్రిని ఆరునెలలకు పైగా ఎలా కొనసాగిస్తున్నారనే దానిపై సమాధానం ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం బిహార్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే తదుపరి విచారణను ఆగస్టు 4కు వాయిదావేసింది. ఇదిలా ఉంటే.. ప్రమాణస్వీకారం సమయంలో కూడా దీపక్ వార్తల్లో నిలిచారు. ప్రముఖ రాజకీయ నాయకులంతా కుర్తా, పైజామా, ధోవతీలతో రాగా.. దీపక్ మాత్రం చాలా డిఫరెంట్‌లుక్‌లో కనిపించి, అప్పట్లో అందరి దృష్టిని ఆకర్షించారు. క్యాజువల్ షర్ట్, ప్యాంట్ ధరించిన ఆయన.. అదే వేదికపై ఉన్న ప్రధాని మోదీని కలిశారు. రాష్ట్రీయ లోక్ మోర్చా చీఫ్ ఉపేంద్ర కుశ్వాహా కుమారుడే ఈ దీపక్. ఆయన తల్లి ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

## మోడీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలి

**ప్రధాని పదవికి మోడీ రాజీనామా చేస్తేనే మంచిది**
**రాష్టాల్లో విద్యార్థులను వేధిస్తే మళ్లీ ఆందోళన తప్పదు**
**కాక్రోచ్ చీఫ్ అభిజిత్ దీప్కే హెచ్చరిక**

పుణె,జూలై30(జై భీమ్ క్రైమ్ న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పదవికి రాజీనామా చేసి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఎద్దేవా చేశారు. దేశాన్ని పాలించడం కంటే ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మోదీ బాగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశాన్ని నడిపే బాధ్యతను మరో నాయకుడికి అప్పగించాలన్నారు. ఢిల్లీలో నిరసనలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత తొలిసారి తన స్వస్థలమైన మహారాష్ట్రకు అభిజీత్ చేరుకున్నారు. ఈ సందర్భంగా అభిజీత్ దీప్కే మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీలో ఆందోళనలను విరమించిన తర్వాత వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి నిరసనకారులను గుర్తించి వేధిస్తున్నాయని ఆరోపించారు. ఆయా ప్రభుత్వాలు వెంటనే ఈ వేధింపులను ఆపాలని, లేకపోతే రానున్న ఎన్నికల్లో విద్యార్థులు, యువత తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో విద్యార్థుల్లో ఉన్న ఆగ్రహం ఏమాత్రం తగ్గలేదన్నారు. యువత ఆగ్రహం ఒక్క మంత్రిపై కాదని, కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. యువతలో ఉన్న అసంతృప్తిని బీజేపీ ఇప్పటికీ అర్థం చేసుకోలేకపోతోందని అభిజీత్ విమర్శించారు. ఇలాగే విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటే ఉద్యమం మరింత ఉద్ధృతమవుతుందని అభిజీత్ హెచ్చరించారు. వీరు ఉగ్రవాదులు కాదని, దేశ భవిష్యత్తని ఆయన పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును ఇలాంటి పరిస్థితులకు గురి చేస్తే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లే అవసరమైతే ప్రభుత్వాన్నీ మార్చే ఉద్యమం చేపడతామని తేల్చిచెప్పారు. ఈసారి ఆందోళన మరింత భారీస్థాయిలో ఉంటుందని హెచ్చరించారు. ఢిల్లీ జంతర్‌మంతర్‌లో సీజేపీ నిరసన సందర్భంగా విద్యార్థులపై పె÷-లలెట్ గన్ వినియోగించిన ఘటనపైనా అభిజీత్ స్పందించారు. అమిత్ షా అయినా, మరెవరైనా సరే పెల్లెట్ గన్ కాల్పులకు ఆదేశాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం సీజేపీ కార్యకర్తలు సంబరాలు చేసుకోవడంపై వచ్చిన విమర్శలను సీజేపీ వ్యవస్థాపకుడు తిప్పికొట్టారు. కార్యకర్తలు 36 రోజుల పాటు ఎండ, వర్షాన్ని లెక్కచేయకుండా కష్టపడి పోరాడారని, అలాంటి విజయం తర్వాత సంబరాలు చేసుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత బీజేపీ కూడా సంబరాలు చేసుకుంటుందని గుర్తు చేశారు. తమ కార్యకర్తలు బీజేపీ మాదిరిగా రహదారులను దిగ్బంధం చేయలేదన్నారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్‌ను పార్లమెంట్‌లో బీజేపీ సన్మానించడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న తర్వాత ఆయనను సన్మానించడం ద్వారా బీజేపీ ఏ సందేశం ఇవ్వాలనుకుంటోందని ప్రశ్నించారు. పేపర్ లీక్ కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చెప్పే మాటలకు, చేతలకు పొంతన లేదని అభిజీత్ ఆరోపించారు. ప్రధాని మోదీ మూడు రోజుల క్రితం పేపర్ లీక్ కేసుల కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారని, అయితే తొలి విచారణకే సీబీఐ తరఫు న్యాయవాది హాజరుకాకపోవడంతో కేసు వాయిదా పడిందని విమర్శించారు. బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన విమర్శలపైనా అభిజీత్ దీప్కే స్పందించారు.

# రామాయణ ట్రైలర్ విడుదల










**అద్భుత దృశ్య కావ్యంగా మలచిన నితీశ్ తివారి**

ఎన్నిసార్లు విన్నా.. ఎంతమంది చెప్పినా.. ఎన్ని యుగాలు మారినా అజరామరం రామ చరితం.. 'రామాయణం' నిత్యనూతనం. ఇప్పటికే ఎన్నోసార్లు దృశ్యరూపం దాల్చిన ఈ మహాకావ్యం ఇప్పుడు మరోసారి నేటితరం ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.దర్శకుడు నితీశ్ తివారీ మలిచిన 'రామాయణ' ట్రైలర్ బ్రహ్మ ముహూర్తంలో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అత్యున్నత నిర్మాణ విలువలు, అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్, అబ్బురపరిచేలా ఉన్న హాలీవుడ్ స్థాయి గ్రాఫిక్స్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. సీతారాముల కల్యాణం, వనవాసం, రామరావణుడి యుద్ధం.. ఇలా ప్రతి ఫ్రేమ్ ఆ అద్భుత గాథను కళ్లకు కడుతోంది. దేవలోకం.. భూలోకం.. పాతాళలోకం.. ముల్లోకాల్లో ఇక ఒక్కటే సామ్రాజ్యం.. రావణ రాజ్యం' అంటూ యశ్ పాత్రను పరిచయం చేస్తూ ట్రైలర్ ప్రారంభమైంది. యశ్ స్క్రీన్‌పై కనిపించిన ప్రతిసారీ తన గాంభీర్యం ప్రేక్షకులను మైమరిపించింది. 'చీకట్లను పారదోలేందుకు ప్రతి యుగంలోనూ ఆ శ్రీమహావిష్ణువు అవతారమెత్తుతాడు' అంటూ రాముడి పాత్రను తీర్చిదిద్దిన విధానం ఆకట్టుకుంది. ప్రశాంతత, ధర్మనిష్ఠను ప్రతిబింబించే రాముడిగా రణ్‌బీర్ కపూర్ ఆకట్టుకున్నారు. మొత్తం నాలుగు నిమిషాల ఈ ట్రైలర్ సినీ ప్రేక్షకులను త్రేతాయుగానికి తీసుకెళ్లింది. ట్రైలర్‌లో ఎక్కువ చర్చిస్తున్న పాత్రల్లో ఒకటి సీతాదేవి. సాధారణంగా మృదుస్వభావిగా చూపించే సీతమ్మను ఇందులో ఖడ్గం పట్టిన యోధురాలిగా చూపించారు. లక్ష్మణ రేఖ సందర్భంలో కూడా ఆమె చేతిలో ఖడ్గం కనిపించడంతో ఇందులో ఆమె పాత్రను కొత్తగా చూపించనున్నట్లు అర్థమవుతోంది. పుష్పక విమానం రామాయణంలో ఎంతో కీలకం. గతంలో వచ్చిన చిత్రాల్లో ఇది సాధారణంగా కనిపించినా.. ఈ సినిమాలో మాత్రం భారీ తామరపువ్వు ఆకారంలో ప్రత్యేక డిజైన్‌తో చూపించారు. ఇక, లంకను జయించిన తర్వాత మూడు లోకాలపై ఆధిపత్యం సాధించాలని రావణుడు సంకల్పిస్తాడు. ఈ క్రమంలో దేవేంద్రుడితో యుద్ధానికి సంబంధించిన సన్నివేశాల్లో ఐరావతాన్ని అద్భుతమైన విజువల్‌తో ఆవిష్కరించారు. సీతను అపహరించే సమయంలో రావణుడిని అడ్డుకునే జటాయువు పాత్రకు ట్రైలర్‌లో మంచి ప్రాధాన్యం దక్కింది. భారీ గరుత్మంతుడిలా, శక్తిమంతమైన రూపంలో జటాయువును చూపించడం విశేషం. శూర్పణఖ భర్త విద్యుజ్జిహ్వ పాత్రలో వివేక్ ఒబెరాయ్ కనిపించారు. రావణుడికి ఆయనకు మధ్య జరిగే ఘర్షణ చూస్తుంటే.. ఇప్పటివరకూ రామాయణంలో తెరపైకి రాని పాత్రలకు కూడా సముచిత స్థానం కల్పించినట్లు తెలుస్తోంది. రాముడి వనవాసానికి కారణమైన మంథర పాత్రను శీబా చద్దా పోషించారు. కైకేయిగా లారా దత్త ప్రత్యేకంగా కన్పించారు. శివధనుస్సు విరిచిన అనంతరం పరశు రాముడు రాముడిని కలిసే ఘట్టం కూడా ట్రైలర్‌లో ఉంది. తన ధర్మ బాధ్యతలను రాముడికి అప్పగించి తపస్సు కోసం వెళ్లే పరశురాముడి పాత్రలోనూ రణ్‌బీర్ కన్పించడం ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేసింది. రాముడిని తిరిగి అయోధ్యకు తీసుకురావడానికి చిత్రకూటానికి వెళ్తాడు భరతుడు. రాముడు నిరాకరించడంతో ఆయన పాదుకలను సింహాసనంపై ఉంచి రాజ్యాన్ని పాలించిన సోదరుడిగా ఆదినాథ్ కొఠారే ఆకట్టుకున్నారు. హనుమంతుడిగా సన్నీ దేవోల్, లక్ష్మణుడిగా రవీ దూబే కూడా తమ పాత్రలకు న్యాయం చేశారు. రకుల్ ప్రీత్ సింగ్ శూర్పణఖ పాత్రలో కనిపించి ఔరా అనిపించారు. రాముడిని ఆకర్షించేందుకు ప్రయత్నించడం, లక్ష్మణుడు ఆమె ముక్కు కోసే సన్నివేశాలు ప్రత్యేకంగా నిలిచాయి. 'ప్రతీకారం తీర్చుకుంటాను శూర్పణఖ.. రాముడికి జరిగే అవమానం ఘోరంగా ఉంటుంది' అంటూ యశ్ చెప్పే డైలాగ్‌తో రామ-రావణ యుద్ధం ఎంత భీకరంగా ఉంటుందో ట్రైలర్‌లో హింట్ ఇచ్చారు దర్శకుడు. ఇక ట్రైలర్‌లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన మరో విషయం.. నేపథ్య సంగీతం.. ప్రపంచ ప్రఖ్యాత సంగీత దర్శకుడు హాన్స్ జిమ్మర్‌తో పాటు ఏ.ఆర్. రెహమాన్ అందించిన సంగీతం సినిమా స్థాయిని మరింత పెంచేలా ఉంది. విజువల్స్‌కు తగ్గట్టుగా వినిపించిన సంగీతం.. ప్రతి సన్నివేశానికి వీక్షకులు లీనమయ్యేలా ఉంది. 'రామాయణ' ట్రైలర్ కేవలం ఓ సినిమా ప్రమోషన్‌లా కాకుండా భారతీయ ఇతిహాసాన్ని ప్రపంచ స్థాయిలో ఆవిష్కరించే మహత్తర సినీ ప్రయాణానికి నాందిగా నిలిచింది. మొదటి భాగం ఈ ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి రూ.4000 కోట్ల బ్జడెట్‌తో ఈ చిత్రం రూపొందుతోంది. రామానంద్ సాగర్ ఆవిష్కరించిన ధారావాహికలో రాముడిగా కనువిందు చేసిన అరుణ్ గోవిల్ ఇప్పుడు దశరథుడిగా నటిస్తున్నారు. సీబా చద్దా.. మంథర పాత్ర పోషిస్తుండగా, శిశిర్ శర్మ వశిష్ఠ మహర్షిగా, అజింక్య దేవ్ విశ్వామిత్ర మహర్షిగా చేస్తున్నారు.

# మరో లవ్ ట్రాక్ మూవీ శ్రీనివాస మంగాపురం

**ఆకట్టుకున్న జయకృష్ణ, రాషా తండానీ నటన**

ఘట్టమనేని కుటుంబం నుంచి యువ హీరోగా పరిచయమవుతున్న జయకృష్ణ, ప్రముఖ నటి రవీనా టండన్ కూతురు రాషా తడాని జంటగా నటించిన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. 'ఆర్ఎక్స్ 100', మంగళవారం వంటి సంచలన చిత్రాల తర్వాత దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ చిత్రంపై మొదటి నుంచి భారీ అంచనాలున్నాయి. మోహన్ బాబు, శ్యామ్, బ్రహ్మాజీ వంటి హేమాహేమీలు ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తిరుపతి నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. నగరంలో అడుగుపెట్టిన యువకుడు శ్రీను (జయకృష్ణ) .. అక్కడి పవర్ ఫుల్ వ్యక్తి పెద్దిరెడ్డి (శ్యామ్) గారాల కూతురు మంగ (రాషా తడాని)ని మొదటి చూపులోనే ఇష్టపడతాడు. ఆమెకు చేరువయ్యే ప్రయత్నంలో ఉండగా, మంగ జీవితానికి సంబంధించి ఒక షాకింగ్ నిజం తెరపైకి వస్తుంది. అసలు ఆ రహస్యాన్ని పెద్దిరెడ్డి ఎందుకు దాచాడు? శ్రీను నేపథ్యం ఏమిటి? మంగతో అతనికి ఉన్న పాత సంబంధం ఏంటి? బళ్లారి ప్రాంతానికి చెందిన వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి (అజయ్)ల మధ్య జరిగిన వివాదాలు ఈ కథను ఎలాంటి మలుపులు తిప్పాయి? చివరికి శ్రీను తన ప్రేమను ఎలా గెలుచుకున్నాడు అనేదే ఈ చిత్ర అసలు కథ. దర్శకుడు అజయ్ భూపతి కూడా 'శ్రీనివాస మంగాపురం' కోసం ఇదే రొటీన్ మాస్ కమర్షియల్ బాటపట్టారు. స్టోరీ పరంగా పెద్దగా కొత్తదనం లేకపోయినా.. విలన్ క్రూరత్వం, హీరోయిన్ వెనక హీరో పడే లవ్ ట్రాక్, మధ్య మధ్యలో వచ్చే పాటలతో ప్రథమార్థం సాగిపోతుంది. జై కృష్ణ తన డాన్సులతో అలరించగా, నరేష్, బ్రహ్మాజీల కామెడీ మంచి రిలాక్సేషన్ ఇస్తుంది. ద్వితీయార్థంలో వచ్చే ఫ్లాష్ బ్యాక్, హీరో హీరోయిన్ల అసలు కథ, యాక్షన్ సీక్వెన్సెస్ ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతాయి. తన గత చిత్రాల తరహాలో కాకుండా, అజయ్ భూపతి ఎలాంటి రిస్క్ తీసుకోకుండా పూర్తిగా 'సేఫ్ గేమ్' ఆడేశారు. పకడ్బందీ స్క్రీన్ ప్లే, బలమైన క్యారెక్టరైజేషన్స్‌పై మరికాస్త దృష్టి పెట్టి ఉంటే ఈ లవ్ అండ్ యాక్షన్ డ్రామా మరో స్థాయిలో ఉండేది. జయకృష్ణ, రాషా తడాని తమ తొలి సినిమాతోనే అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ముఖ్యంగా జయకృష్ణ ఎమోషనల్ సన్నివేశాల్లో మంచి పరిణతి చూపించాడు. డాన్సులు, యాక్షన్ సీక్వెన్స్‌లలోనూ ఆకట్టుకున్నాడు. రాషా తడాని కూడా తన అందం, అభినయంతో తొలి చిత్రంతోనే మంచి మార్కులు కొట్టేసింది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. మోహన్ బాబు తన సీనియారిటీతో, పవర్ ఫుల్ ఇంటెన్సిటీతో పాత్రకు పూర్తి వన్యాయం చేశారు. కిక్ శ్యామ్, అజయ్ తమ విలనిజంతో సినిమాను నిలబెట్టగా.. బ్రహ్మాజీ, నరేష్‌ల కామెడీ అక్కడక్కడా నవ్విస్తుంది. దర్శకుడు అజయ్ భూపతి ఎంచుకున్న లవ్ అండ్ ఫ్యాక్షన్ బ్యాక్‌డ్రాప్ బాగుంది. సంగీత దర్శకుడు జీవి ప్రకాష్ కుమార్ అందించిన పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమా స్థాయిని పెంచాయి. ముఖ్యంగా స్క్రీన్ పై పాటలు మరింత రిచ్‌గా కనిపిస్తాయి.




# లెనిన్ సరికొత్త రికార్డులు

**వందకోట్ల క్లబ్బులో అఖిల్ లెనిన్ చేరిక**

టాలీవుడ్ యువ సామ్రాట్ అఖిల్ అక్కినేని కెరీర్‌లో ఓ సరికొత్త చరిత్రాత్మక అధ్యాయం మొదలైంది. ఆయన నటించిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ లెనిన్ చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తూ, ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్ల మైలురాయిని విజయవంతంగా అధిగమించింది. దీంతో అఖిల్ కెరీర్‌లో తొలి బ్లాక్ బస్టర్‌ను నమోదు చేయడంతో పాటు తొలి రూ.100 కోట్ల సినిమాగా రికార్డుల కెక్కింది. జూలై 10న భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా, తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించింది. దర్శకుడు మురళి కిషోర్ అబ్బూరు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ముఖ్యంగా సినిమాలో అఖిల్ కొత్త మేకోవర్, పవర్ ప్యాక్డ్ మాస్ యాక్షన్ సీక్వెన్స్‌లు, హై-ఓల్టేజ్ ఎమోషనల్ సన్నివేశాలు థియేటర్లలో ప్రేక్షకులను కట్టిపడేశాయి. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా అత్యున్నత నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని నిర్మించాయి. నిర్మాత నాగవంశీ, నాగార్జున అనుసరించిన పబ్లిసిటీ వ్యూహాలు సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి. ఇక తమ అభిమాన హీరో అఖిల్ ఖాతాలో తొలి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ పడటంతో అక్కినేని అభిమానులు సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. సినిమా విజయాన్ని పురస్కరించుకుని చిత్ర యూనిట్ కూడా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రేక్షకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విశ్వంభరతో పోటీ పడనున్న జైలర్-2



అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి ఆయన అభిమానులు ఇప్పటినుంచే ఇప్పటి నుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అయితే ఆగష్టు 22న రానున్న మెగాస్టార్ బర్త్ డే కానుకగా ఆయన నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సోషియో-ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' నుంచి అదిరిపోయే అప్‌డేట్ రాబోతున్నట్లు తెలుస్తుంది. దర్శకుడు మల్లిడి వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ భారీ బ్జడెట్ చిత్రం, విజువల్ ఎఫెక్ట్స్ పనుల కారణంగా ఇంతకాలం ఆలస్యం అయినప్పటికీ, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను శరవేగంగా ముగింపు దశకు తీసుకువచ్చింది. యూవీ క్రియేషన్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో అందాల తార త్రిష నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి అద్భుతమైన బాణీలు, నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు. కాగా, ఈ సోషియో-ఫాంటసీ అడ్వెంచర్‌ను దసరా పండుగకు టా÷-గ్గ్÷ట్ చేస్తూ అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన ఆగస్టు 22న చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా చిత్రబృందం ప్రకటించబోతున్నట్లు సమాచారం. అయితే చిరంజీవి దసరా పండుగకు రాబోతుండటం అంతకంటే ఒక్కరోజు ముందుగానే రజనీకాంత్ జైలర్ 2 ప్రేక్షకులు రాబోతుండడంతో ఈ రెండు సినిమాలకు బాక్సాఫీస్ వద్ద బిగ్ క్లాష్ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ భారీ పోటీతో టాలీవుడ్ వర్సెస్ కోలీవుడ్ బాక్సాఫీస్ వార్ తారాస్థాయికి చేరడం ఖాయమని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు.

# సూర్య 47 దీపావళి బరికోసం సిద్ధం

తమిళ స్టార్ హీరో సూర్యకు ఇప్పటికే వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. రీసెంట్ గా జితు మాధవన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'సూర్య47' షూటింగ్‌ను పూర్తి చేశారు. చిత్రబృందం విడుదల చేసిన బీహైండ్ ది సీన్స్ వీడియోతో షూటింగ్ ముగిసిన విషయాన్ని అధికారికంగా వెల్లడించగా, ఇప్పుడు ఈ సినిమా విడుదల తేదీపై ఆసక్తికర చర్చ మొదలైంది. అందుతున్న సమాచారం ప్రకారం, 'సూర్య47'ను ఈ దీపావళి సందర్భంగా థియేటర్లలో విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ వార్త నిజమైతే సూర్యకు ఇది వరుసగా మూడో థియేట్రికల్ విడుదలగా నిలవనుంది. ఇప్పటికే 'కరుప్పు'తో ప్రేక్షకులను పలకరించిన ఆయన, ఆగస్టు 14న వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆ సినిమా విడుదలైన కొద్ది నెలలకే 'సూర్య47' కూడా థియేటర్లలోకి వస్తే, ఒకే ఏడాదిలో వరుసగా మూడు సినిమాలతో అభిమానులను అలరించిన హీరోగా సూర్య నిలుస్తారు. అయితే దీపావళి బరిలో వెట్రిమారన్ దర్శకత్వంలో సిలంబరసన్ టి.ఆర్ నటిస్తున్న 'అరసన్' కూడా విడుదలకు సిద్ధమవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోటీ నెలకొనే అవకాశం కనిపిస్తోంది.

